# విశాలాంధ్ర

ప్రకాశం బాపట్ల

బుధవారం 07 ఫిబ్రవరి 2024 8 పేజీలు


## వైసీసీలో కొనసాగుతున్న
# అనిశ్చితి

- దూరంగా ఎంపీ మాగుంట
- అసంతృప్తిగా ఉన్న బాలినేని
- గిద్దలూరు, మార్కాపురం అదే పరిస్థితి

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు :

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో అసంతృప్తి జ్వాలలు చల్లారడం లేదు. జిల్లాలో ముందుగా అనుకున్నది ఒకటి జరుగుతున్నది మరొకటిలాగా అభ్యర్థుల ఎంపిక ఉండటంతో ఎవరికివారే అసంతృప్తిగా ఉన్నారు. పార్టీ అధిష్టానం అందరినీ సమన్వయంతో ముందుకెళ్లాలని సూచిస్తున్నప్పటికీ ఎంతవరకు పనిచేసిద్దోనన్న సందేహాలు అందరిలో నెలకొని ఉంది. సోమవారం రాత్రి విజయవాడలో ఒంగోలు పార్లమెంట్ రీజనల్ కో ఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సమక్షంలో ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలు ప్రత్యేక సమావేశాలు అయ్యాయి. అందరం కలిసికట్టుగా ముందుకెళ్లాని చెవిరెడ్డి సూచించారు. అయితే బాలినేని మాత్రం పార్టీ నిర్ణయానికి తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. ఒంగోలు ఎంపీ అభ్యర్థితో పాటు గిద్దలూరు, మార్కాపురం నియోజకవర్గాల అభ్యర్థుల ఎంపిక కూడా బాలినేని పాత్ర కన్పించలేదు. నిన్న మొన్నటి వరకు అంత తానే చూసుకున్న పార్టీని ఒక్కసారిగా బాలినేని ప్రాధాన్యతను తగ్గించడంతో పార్టీలో కొనసాగాలా పార్టీకి దూరంగా ఉండాలా అనే సందిగ్ధతలో బాలినేని ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. మరోవక్క గిద్దలూరు నియోజకవర్గం సమన్వయకర్తగా నియమించిన మార్కాపురం ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి కూడా అసంతృప్తిగా ఉన్నారు. తన స్థానాన్ని తనకు ఇవ్వకుండా అన్నా రాంబాబును తీసుకొచ్చి పెట్టడం వలన పార్టీ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. తాను గిద్దలూరుకు వెళ్లి పోటీ చేసి గెలవగలనా, ఈ సమయంలో ఇంత రిస్క్ అవసరమా అనే ఆలోచనలో పడ్డారు. దీంతో అసలు గిద్దలూరు నుంచి పోటీలో దిగుతారా లేదా అనే సందేహాలు కూడా లేకపోలేదు. ఇక అన్నా రాంబాబు తప్పక మార్కాపురం నియోజకవర్గం నుంచి పోటీకి సిద్ధమయ్యారు. గత కొన్ని రోజులుగా ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ఒంగోలు రీజనల్ కో ఆర్డినేటర్‌గా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పేరును వైసీపీ అధిష్టానం ఖరారు చేసింది. దీంతో వచ్చే ఎన్నికల్లో మాగుంటకు టికెట్టు లేదన్న విషయాన్ని వైసీపీ చెప్పగానే చెప్పింది. దీంతో మాగుంట శ్రీనివాసరెడ్డి మరోసారి వైసీపీని వీడి టీడీపీలో చేరేందుకు సమాయత్తం అవుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అధికారికంగా ఒంగోలు వైసీపీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పేరు ప్రకటించినా మరుక్షణమే మాగుంట పార్టీని వీడే అవకాశం ఉంది.

### దేశచారిత్రక సంపదలను
## భద్రపరచుకోవాలి

**కలెక్టర్ పి.రంజిత్ బాషా**

విశాలాంధ్ర - బాపట్ల : దేశంలో అరుదైన చారిత్రక సంపదలను భద్రపరచుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా చెప్పారు. భట్టిప్రోలులో చారిత్రాత్మకమైన దాతు గర్భ స్థూపాన్ని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా సంయుక్త కలెక్టర్ సి.హెచ్ శ్రీధర్ మంగళవారం పరిశీలించారు. చారిత్రక సంపదలు సంరక్షించుకోవాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. క్రీస్తు పూర్వం 500 సంవత్సరాల క్రితం భట్టిప్రోలులో నిర్మించిన బౌద్ధ స్థూపాన్ని పరిశీలించారు. బుద్ధుడు సంచరించిన ప్రాంతాలలో భట్టిప్రోలు ఉన్నట్లు పరావస్తు శాఖ సిబ్బంది ఆయనకు వివరించారు. బుద్ధుడి అస్తికలను దేశంలోని ఆరు ప్రాంతాలలో భద్రపరచగా అందులో భట్టిప్రోలులో ఒకటని ఆయనకు తెలిపారు. ఆయన వెంట రేపల్లె ఆర్డీఓ హేలా షారోన్ తదితరులు ఉన్నారు.


**ఎమ్మెల్యే ఏలూరి కేసులో పోలీసులకు చివాట్లు** 2 లో..


## నేడు షర్మిల బాపట్ల జిల్లా పర్యటన

- విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన మాజీ కేంద్ర మంత్రి జేడీ శీలం
- రోడ్ షో బహిరంగ సభ ఏర్పాట్ల పరిశీలన

విశాలాంధ్ర - బాపట్ల : ఏపీ పీసీసీ చీఫ్ వైయస్ షర్మిల రెడ్డి బుధవారం జిల్లాలో పర్యటించనున్నారు. పీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలుగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి బాపట్ల రానున్న నేపథ్యంలో పార్టీ నాయకులు విజయ వంతం చేసేందుకు గత కొన్ని రోజులుగా గ్రామాల్లో పర్యటించి ప్రజలను మేల్కొల్పుతున్నారు. కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం బాపట్ల జిల్లాలో షర్మిలారెడ్డి రోడ్ షో బహిరంగ సభ ప్రదేశాలను పరిశీలించి పార్టీ ముఖ్య నాయకులకు దిశా నిర్దేశం చేశారు. బాపట్లలో రోడ్ షోకు భారీగా జన సమీకరణ పక్కాప్లాన్ రెడీచేసుకున్నారు. గ్రామాల నుంచి ప్రజలు షర్మిలారెడ్డిని చూసేందుకు వీలుగా వాహనాలను మిగతా 2 లో ...


**ఎస్టీయు బాపట్ల జిల్లా నూతన కమిటీ ఎన్నిక** 8 లో..


# టీడీపీ సర్వేతో క్యాడర్‌లో సందిగ్ధం

- పొత్తులో జనసేనకు కేటాయిస్తారని పుకార్లు
- తెరపైకి కొత్త పేరు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రతి ఒక్క పార్టీ ఆచితూచి అడుగులు వేస్తున్నాయి. అధికార వైకాపా ఇప్పటికే ఇంఛార్జిలను మారుస్తూ అభ్యర్థులను ప్రకటిస్తూ ముందుకు దూసుకు పోతున్నది. ప్రతి పక్షంలో ఉన్న తెలుగుదేశం, జనసేనపార్టీలు జట్టు కట్టి ఎన్నికలలో అధికార వైకాపాతో ఢీ కొట్టడానికి సమాయత్తం అవుతున్నాయి. చీరాలలో నిర్వహించిన సామాజిక సాధికార యాత్రలో నియోజకవర్గ వైకాపా ఇంఛార్జి కరణం వెంకటేష్ వైకాపా అభ్యర్థిగా పోటీ చేస్తారని, గెలిపించాలని నేతలు కోరారు.దీనితో వైకాపా నుండి కరణం వెంకటేష్ పోటీ ఖరారు అయినట్లయ్యింది.కానీ ప్రతి పక్షంలోనే సందిగ్ధం నెలకొంది.గత ఎన్నికలలో తెదేపా అభ్యర్థిగా గెలిచిన ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి తదనంతర రాజకీయ పరిణామాల నేపథ్యంలో వైకాపాకు మద్దతు ప్రకటించారు. తెదేపా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా పనిచేసిన ఎమ్మెల్సీ పోతుల సునీత వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. దిక్కుాచి లేని నావలా ఉన్న చీరాల నియోజకవర్గం తెదేపా ఇంఛార్జిగా యడం బాలాజీని నియమించినప్పటికీ వ్యక్తిగత,వ్యాపార కారణాల రీత్యా పార్టీ కార్యక్రమాలకు ఆయన దూరంగా ఉన్నారు.అనంతరం ముగ్గురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసి నియోజకవర్గంలో పార్టీని నడిపారు. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో తెదేపా ఇంఛార్జిగా మద్దులూరి మాల కొండయ్యను ఎంపిక చేసి చీరాల పంపారు. నాయకులు మారినా నిబద్ధత కలిగిన కార్యకర్తలు నియోజక వర్గంలో తెలుగు దేశం పార్టీ స్వంతం.కొండయ్య కార్యకర్తలకు అండగా నిలిచి వారిని క్రియా శీలకంగా మార్చారు. తనయుడు, యువ నాయకులు గౌరీ అమర్‌నాథ్ సహకారంతో పార్టీని బలోపేతం చేయడానికి తన వంతు ప్రయత్నం చేసి విజయవంతం అయ్యారు. పార్టీకి దూరంగా ఉన్న నాయకులను సైతం పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేలా చేశారు. క్యాడర్‌కు భరోసా ఇవ్వడంతో వారు కూడా క్రియాశీలకంగా మారి పార్టీ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. నియోజకవర్గంలో తెదేపాను బలోపేతం చేసి శ్రేణులకు అండగా ఉంటూ వారి హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు. అధికారికంగా అభ్యర్థులను ఖరారు చేస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇప్పటికే ఒకసారి ఫోన్ ద్వారా తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు వాయిస్‌తో సర్వే నిర్వహించారు. అప్పుడు కొండయ్య పేరుతో నోటాను మాత్రమే జత చేసి సమాచారం సేకరించారు.నిర్వద్ధంగా కొండయ్య పేరును కార్యకర్తలు తెలిపినట్లు సమాచారం.తర్వాత స్థానిక నాయకుల పేరుతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం,అందులో కొండయ్య ఫోటోలు లేకపోవడం,తమకే తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మద్దతు ఉన్నదని ప్రకటించుకుంటూ కొందరు నాయకులు ముందుకు వచ్చారు.మంగళవారం మరల తెదేపా సర్వే పేరుతో క్యాడర్‌కు ఫోన్లు చేసి నియోజక వర్గంలో కొండయ్య పేరుతో పాటు మునగపాటి వెంకటేశ్వరరావు,నోటా పేర్లు రావడంతో కార్యకర్తలలో ఆశ్చర్యం

మిగతా 2 లో ...

## ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శిగా గుడివాడ అమరనాథ్ ఎన్నిక

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : రాష్ట్రోపాధ్యాయ సంఘం బాపట్ల జిల్లా 77వ వార్షిక కౌన్సిల్ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా గుడివాడ అమరనాథ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎస్టీయు పిట్టలవానిపాలెం మండల శాఖ అధ్యక్షులు ఈమని సాంబశివరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత 22 సంవత్సరాలుగా సంఘానికి విశేషమైన సేవ చేసిన ఫలితంగా ఈ పదవికి ఎంపికవడం సంతోషకరమన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన గుడివాడ అమరనాథ్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పట్ల అవగాహన కలిగి, ఉపాధ్యాయ సమస్యల పట్ల నిబద్ధతతో పోరాటం చేస్తూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ప్రభుత్వం చెల్లించవలసిన ఆర్థిక బకాయిలు, పెండింగ్ డిఏ లు వెంటనే చెల్లించాలని, సిపిఎస్ జిపిఎస్ విధానాలను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, మధ్యంతర భృతి ప్రకటించాలని, డీఎస్సీలో పోస్టులు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మండలానికి చెందిన గుమ్మడి కాంచనరావు జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారన్నారు. ఉపాధ్యాయులకు సేవలు అందించడంలో ఎస్టియు అగ్రభాగాన ఉందని మండల ప్రధాన కార్యదర్శి గాదె రమేష్ బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్టీయు మండల కార్యవర్గ సభ్యులు కుంచాల శ్రీనివాసరావు, డి.నానిబాబు, ఎల్ శివ ప్రసాద్, మండే ప్రభాకర్ రావు, ఎం రాజలక్ష్మి తదితరులు అభినందనలు తెలిపారు.

## దుప్పట్ల పంపిణీ

విశాలాంధ్ర - కర్లపాలెం : మండలంలోని సమ్మెటవారిపాలెం గ్రామంలో,నల్లమోతువారిపాలెం గ్రామంలో కోన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పెన్షన్ దారులకు ఎమ్మెల్యే కోన రఘుపతి, ప్రముఖ సినీ రచయిత కోన వెంకట్ దుప్పట్లు పంపిణీ చేశారు. ట్రస్టు ఆధ్వర్యంలో గత మూడు దశాబ్దాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల పార్టీ కన్వీనర్ యల్లావుల ఏడుకొండలు, మార్కెట్‌యార్డ్ చైర్మన్ దొంతిబోయిన సీతారామరెడ్డి, మందపాటి పరమానంద కుమార్, ఎంపీపీ యరం వనజ,చిక్కాల సాగర్,ఆసిఫ్ ఆలీ,ఆట్ల ప్రసాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు

విశాలాంధ్ర - బాపట్ల : మండలంలోని వెస్ట్ బాపట్ల పంచాయతీ,నాగేంద్రపురం గ్రామానికి చెందిన 41మంది వైసిపి కార్యకర్తలు మండల మాజీ అధ్యక్షులు కావూరి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకొని పార్టీలోకి చేరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముక్కముల సాంబ శివరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్యాడర్‌లో సందిగ్ధం

(మొదటిపేజీ తరువాయి)

వ్యక్తమవుతున్నది. తెదేపా అధిష్టానం ఎవరిని అభ్యర్థిగా నిర్ణయించి ప్రకటించినా క్యాడర్ మొత్తం వారి విజయానికి కృషి చేసే చరిత్ర చీరాల నియోజకవర్గానికి ఉన్నది.మధ్యలో జనసేన పార్టీతో పొత్తులో ఉన్న కారణంగా చీరాల నియోజకవర్గం ఆ పార్టీ అభ్యర్థికి కేటాయిస్తారని పుకార్లు షికారు చేస్తున్నాయి.వీటన్నిటికీ ఫుల్ స్టాప్ పెట్టి పోటీ చేసే అభ్యర్థిని ప్రకటిస్తే తప్ప శ్రేణుల్లో ఏర్పడిన సందిగ్ధం వీడేలా లేదు.

# ఎమ్మెల్యే ఏలూరి కేసులో పోలీసులకు చివాట్లు

- 41 ఏ నోటీసులు ఇవ్వాలని హైకోర్టు ఆదేశం
- ఏలూరి వివరణ తీసుకోవాలి..
- వెనక్కి తగ్గిన పోలీసులు

విశాలాంధ్ర - మార్టూరు : తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావుపై పెట్టిన అక్రమ కేసులో హైకోర్టు ఏపీ పోలీసులకు చివాట్లు పెట్టింది. ఏడేళ్లలోపు జైలు శిక్షకు వీలున్న కేసులలో సిఆర్‌పిసి సెక్షన్ 41ఏ నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేయడానికి ప్రయత్నించడం ఏమిటని మండిపడింది. మంగళవారం రెండవ రోజు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిపింది. కోర్టు ఆగ్రహం వ్యక్తం చేయడంతో 41ఏ నోటీసు నిబంధనలు అనుసరిస్తామని ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టుకు హామీ ఇచ్చారు. ఈ మేరకు ఏపీ పోలీసులు మెమో దాఖలు చేశారు. ఏపీ పోలీసుల మెమోలోని వివరాలను హైకోర్టు నమోదు చేసింది. నోటీసులు ఇచ్చి ఎమ్మెల్యే ఏలూరి వివరణ తీసుకోవాలని ఏపీ పోలీసులకు హైకోర్టు సూచించింది.

**- నిన్న హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు :**
పోలీసులు అరెస్ట్ చేస్తారని ఎంపీ ఎమ్మెల్యేలే భయపడుతుంటే సామాన్యుల పరిస్థితి ఏమిటని హైకోర్టు ఘాటుగా వ్యాఖ్యానించింది. పోలీసుల తీరుపై ఎమ్మెల్యే ఏలూరి కోర్టును ఆశ్రయించి ముందస్తు మధ్యంతర బెయిలు మంజూరు చేయాలని సిఆర్పిసి 41ఏ నిబంధనలు పాటించేలా ఆదేశాలు ఇవ్వాలని రెండు అనుబంధ పిటిషన్ వేశారు. ఈ నేపథ్యంలో హైకోర్టుపై విధంగా స్పందించింది. దీంతో రెండవ రోజు 41 ఏ నోటీసులు ఇస్తామని పోలీసులు కోర్టుకు విన్నవించారు.

**- కేసు ఇలా**
గ్రానైట్ ఫ్యాక్టరీలలో అనుమతులు లేకుండా వైసీపీ నేతలతో తనిఖీలు చేస్తున్న మైనింగ్ అధికారులను ఎమ్మెల్యే ఏలూరి ప్రశ్నించారు. కర్రలు కారం పొట్లాలతో తనిఖీలకు రావడం ఏమిటని నిబంధనలు తుంగలో తొక్కి ఇలా వైసీపీ నేతలతో వచ్చి దురుసుగా ప్రవర్తించడాన్ని ఆయన తప్పు పట్టారు. ఈ నేపథ్యంలో రాజకీయ కక్షలో భాగంగా గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానులు, తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులపై అక్రమ కేసులు బనాయించారన్నారు. ఎమ్మెల్యే ఏలూరి అనుచరులు గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానులను అరెస్టు చేసి జైలుకు పంపారు. ఈ కేసులో ఎమ్మెల్యే ఏలూరిని ఏ 8గా చేర్చి అరెస్టు చేసేందుకు పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. దీంతో ఎమ్మెల్యే ఏలూరి పోలీసుల తీరుపై హైకోర్టును ఆశ్రయించారు.

**- కోర్టు ఆదేశాలతో వెనక్కి..**
ఎమ్మెల్యే ఏలూరిని అరెస్టు చేయడంలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించడం 41ఏ నోటీసులు ఇవ్వకుండా తదుపరి చర్యలు పూనుకోవడాన్ని కోర్టు తప్పుపట్టింది. నిబంధనల ప్రకారం నడుచుకోవాలని 41ఏ నోటీసులు ఇచ్చి వివరణ తీసుకోవాలని సూచించింది. ఇప్పటికే ఎలాంటి నోటీసు ఇవ్వకుండా ఆరుగురును అరెస్ట్ చేసి జైలుకు పంపడాన్ని హైకోర్టు దృష్టికి తీసుకువచ్చారు. దీంతో కోర్టు ఈ కేసును తీవ్రంగా పరిగణించింది.

**- కేసులు వేసినందుకే వేధింపులు**
పర్చూరు నియోజకవర్గంలో వైసీపీ నేతలు నిబంధనలకు విరుద్ధంగా అర్హులైన వేలాది మంది ఓట్లు తొలగించేందుకు ఫాం 7లు దరఖాస్తు చేశారు. దీనిలో ప్రభుత్వ యంత్రాంగం వైసిపి నేతలకు అనుకూలంగా వ్యవహరించడం నిబంధనలు తుంగలో తొక్కడంతో పూర్తి సాక్ష్యాధారాలతో ఎమ్మెల్యే ఏలూరి హైకోర్టును ఆశ్రయించారు.దీంతో హైకోర్టు పలువురు పోలీసు ఉన్నతాధికారులపై చర్యలు చేపట్టింది.ఈ నేపథ్యంలో కొందరు ప్రభుత్వ పెద్దలు అధికార యంత్రాంగం వైసీపీ నేతలు కక్షపూరితంగా అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేసేందుకు పావులు కదిపారు.కోర్టు తీర్పుతో యంత్రాంగం అప్రమత్తమైంది.నిబంధనల ప్రకారం నడుచుకుంటామని కోర్టుకు హామీ ఇచ్చారు.

# అర్హులైన వారందరికీ ఇంటి స్థలాలు పంపిణీ చేస్తాం

## కలెక్టర్ పి.రంజిత్ బాషా

విశాలాంధ్ర - బాపట్ల : అర్హులైన వారందరికీ ఇంటి స్థలాలు పంపిణీ చేస్తామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం భట్టిప్రోలు మండలంలోని వ్యవసాయ మార్కెటింగ్ యార్డ్ ఆవరణలో మంగళవారం జరిగింది. మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను ఆయన స్వీకరించారు. అక్కడికక్కడే వాటికి జిల్లా కలెక్టర్ పరిష్కార మార్గం చూపారు.ఇంటి స్థలాలు లేని నిరుపేదలందరికీ నివాస యోగ్యమైన భూమి ఇస్తావని జిల్లా కలెక్టర్ చెప్పారు.భట్టిప్రోలు మండలంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలు సత్వరమే పరిష్కరిస్తామన్నారు.ఇప్పటివరకు 351అర్జీలు జగనన్నకు చెబుదాం వెబ్ సైట్‌లో నమోదయా యన్నారు. అందులో 281 పరిష్కరించగా, మిగిలినవి పెండింగ్‌లో ఉండడంపై ఆరా తీశారు.40 అర్జీలు పునరావృతం కావడంపై క్షేత్రస్థాయి అధికారులను ప్రశ్నించారు.సక్రమంగా పనిచేయకపోతే వారిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నిబద్ధతతో అధికారులు పనిచేయాలని సూచించారు. ఇంటి స్థలాల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తక్షణమే భూమి కేటాయించాలని అధికారులను ఆయన ఆదేశించారు. రెవిన్యూ అంశాలపై వచ్చిన దరఖాస్తులను ఆయన పరిశీలించి కొన్నింటికి అక్కడికక్కడే పరిష్కార మార్గం చూపారు.కొందరు రహదారులు నిర్మించాలని,మురికి నీరు బయటకు వెళ్లడానికి సైడ్ కాలువలను ఏర్పాటు చేయాలని మరికొంతమంది వినతులు ఇవ్వడంపై సంబంధిత అధికారులతో ఆయన చర్చించారు. తక్షణమే సంబంధిత పనులు చేపట్టాలని ఆదేశించారు. అర్జీలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, రేపల్లె ఆర్డీఓ హేలా షారోన్ పాల్గొన్నారు.

**- గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి**
గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా చెప్పారు. భట్టిప్రోలు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యశాలలోని ఓపి విభాగం, ఆపరేషన్ థియేటర్, మందులగది, వైద్య పరీక్షలు నిర్వహించే గదులను ఆయన పరిశీలించారు. ప్రజలకు నిరంతరం అందు బాటులో ఉండాలన్నారు. అత్యవసర సేవలందించడంలో వైద్య సిబ్బంది సహకరించాలన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు ఏర్పడ కుండా పనిచేయాలన్నారు. ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు.ఆయన వెంట జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ తదితరులు ఉన్నారు.

## నేడు షర్మిల బాపట్ల జిల్లా పర్యటన

(మొదటిపేజీ తరువాయి)

సైతం ఏర్పాటు చేశారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గంటా అంజిబాబు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జెడి శీలం మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత గత 10 సంవత్సరాలుగా దేశానికి చేసింది ఏమీ లేదన్నారు. 2000 నోటు ఎందుకు ముద్రించారు. మళ్ళీ ఎందుకు ఆపారు తెలియని పరిస్థితి నెలకొందన్నారు. జీఎస్టీ పేరుతో సామాన్యుల నడ్డి విరుస్తున్నారన్నారు.జీఎస్టీ విధింపు వలన చిన్న సన్న కారు పరిశ్రమలు మూతపడ్డాయన్నారు. మోడి అధికారంలోకి వచ్చిన తరువాత తన ఇష్టానుసారంగా చట్టాలను చేసి దేశాన్ని సర్వనాశనం చేశారన్నారు. రెండు కోట్ల మందికి అన్నీ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి ఉద్యోగ అవకాశాలు లేకుండా నిరుద్యోగులుగా చేశారన్నారు.ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వ పోగా పోలవరం పూర్తి చేయలేదన్నారు. ఈ సమస్యలపై తెలుగుదేశం పార్టీ, వైయస్సార్‌సిపి ప్రభుత్వం ఒక్కసారి కూడా ప్రశ్నించిన దాఖలాలు లేవన్నారు.ఇండియా కూటమి అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందన్నారు. కేంద్రం సహకార ఉంటేనే భవిష్యత్తులో రాష్ట్రం అభివృద్ధికి చెందుతుందన్నారు. బుధవారం మధ్యాహ్నం మూడు గంటలకు బాపట్ల కొత్త బస్టాండ్ వద్ద నుండి వైఎస్ షర్మిల భారీ రోడ్ షో ప్రారంభమై పాత బస్టాండ్ మీదుగా జమ్ములపాలెం పెద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ బహిరంగ సభ ఉంటుందన్నారు. జిల్లా నలుమూల మహిళలు అభిమానులు పార్టీ కార్యకర్తలు ఈ సభలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గంట అంజిబాబు,కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ అధ్యక్షులు పఠాన్ రాజేష్,మండల పార్టీ అధ్యక్షులు శంకర్ రెడ్డి, ఎస్సీఆర్ కుమార్, అంద్రాజు రవి,శీలం సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## రాళ్లపల్లిలో 20 కుటుంబాలు టీడీపీలో చేరిక

**విశాలాంధ్ర-వెలిగండ్ల :** మండలంలోని రాళ్లపల్లి గ్రామ పార్టీ కడియం లక్ష్మయ్య తగరం రాజారత్నం, గ్రామ మహిళా అధ్యక్షురాలు మేడబోయిన కుమారి ఆధ్వర్యంలో మంగళవారం మాజీ మండల అధ్యక్షులు శ్యామల కాశిరెడ్డి, తెలుగుదేశం కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో 20 కుటుంబాలు టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ అధికార పార్టీ ప్రజలను పట్టించుకోకపోవడం అధిక పన్నుల భారం మోపుతూ నవరత్నాల పేరుతో ప్రజలను వంచిందని అన్నారు. మండల తెలుగు రైతు అధ్యక్షులు మీనిగా కాశయ్య మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ప్రజల పడుతున్న కష్టాలను ప్రభుత్వం ఇచ్చిందని అన్నారు. పేరుకు అన్ని చేసినామని చెబుతూ ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు. ఈ క్రమంలో టిడిపి కండవుల కప్పుకున్న వారిలో వేంపాటి వెంకటేశ్వర్ రెడ్డి, తగరం చిన్న పుల్లారెడ్డి, సాని కొమ్మ వెంకటేశ్వర రెడ్డి, వెంపాటి తిరుపతిరెడ్డి, తగరం నతనీయులు, తగరం కొండయ్య, తగరం రాజేష్, సకిలి నీటీ యాకోబు, సకిలనేటి సూరి, యరాశి రమణయ్య, యారాశి వెంకటస్వామి, రాయల చెంచయ్య, శ్రీను, రాపాటి వెంకటేశ్వర్లు, వంగపాటి అల్లూరి, లింగం రామనారాయణరెడ్డి, నరసారెడ్డి, రేగలగడ్డ చిన్న నరసయ్య, గుర్రపు శాల గుంటయ్య, కడం వెంకటేశ్వర్లు, మేడ పైన కుమారి, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా అధికార ప్రతినిధి గోడగట్ల హరికృష్ణ, చిలకల కృష్ణారెడ్డి, నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్, నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి యద్దనపూడి సాల్మన్ రాజ్, కొండు విజయభాస్కర్ రెడ్డి, వెన్న రమణారెడ్డి, చందా బాలకాశిరెడ్డి, బొబ్బ భూపాల్‌రెడ్డి, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో స్వచ్ఛంద సంస్థలు భాగస్వామ్యం కావాలి

**విశాలాంధ్ర-కనిగిరి :** నూతన మున్సిపల్ కమిషనర్ (కనిగిరి) కె. డానియేలు జోసఫ్‌ను మంగళవారం అధికారులు,మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ పాటు మండల న్యాయ సేవాధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్లు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, జీఎస్అండ్ జీడీకే ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవకుమార్ మంగళవారం కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. కమిషనర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధిలో స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావాలని కోరారు. మెప్మా అధికారి రఘు, వివేకానందాకుమార్, ఏఈ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## రేపు 'రైజ్'లో నేటి విద్యావిధానంపై అవగాహన సదస్సు

**విశాలాంధ్ర-ఒంగోలు:** స్థానిక రైజ్ కృష్ణసాయి ప్రకాశం విద్యాసంస్థలలో గురువారం ఎపి రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో రాష్ట్రంలో అమలు పరస్తున్న విద్యావిధానంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు విద్యాసంస్థల సెక్రటరీ శిద్దా హనుమంతరావు మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన వక్తగా ఎపి హయ్యర్ ఎడ్యుకేషన్ ఉపాధ్యక్షులు,రాష్ట్ర క్వాలిటీ ఎష్యూరెన్స్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ రామమోహనరావు హాజరై నేటి విద్యావిధానం గురించి వివరిస్తారని, విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యాసంస్థల డైరెక్టర్ భాస్కరరావు కోరారు.

## 10న మహాజనసభ

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఎన్.జి.ఓ. సహకార గృహనిర్మాణ సంఘం మహాజనసభ ఈ నెల 10న స్థానిక ఎన్జీవో హోంలో జరుగుతుందని సంఘ పాలకవర్గం నిర్ణయించినట్లు అధ్యక్ష ప్రధాన కార్యదర్శి, కోశాధికారులు మహమ్మద్ పాషాఖాన్, ఎస్.కె.ముగ్బుల్ షరీఫ్, సిహెచ్.సింగయ్య మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 2022 జనవరి 7వ తేదీన కలెక్టర్ స్థల ధరను నిర్ణయిస్తూ డి.ఆర్.ఎం.కు రాసిన లేఖమీద సొసైటీ నుంచి కలెక్టర్‌కు నోటిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ నామ్స్‌పై ఉత్తర్వులను సొసైటీ, ఎన్జీవో నేతలు సంయుక్తంగా ఇవ్వటం జరిగిందన్నారు. దీనిపై చర్చించటం జరుగుతుందన్నారు. సభ్యులందరూ పాల్గొనాలని కోరారు.

# జగనన్నకు అండగా ఉందాం

## ఆసరా చెక్కుల పంపిణీ

**విశాలాంధ్ర-హనుమంతునిపాడు:** డ్వాక్రా మహిళల ఆర్థికవృద్ధికి సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారనీ, ఇచ్చిన మాట ప్రకారం పూర్తిస్థాయిలో నాలుగు విడతల వైయస్సార్ ఆసరా పథకం ద్వారా రుణమాఫీ చేశారని వైసీపీ కనిగిరి ఇంచార్జ్, జెడ్పీటీసీ, దద్దాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం వైయస్ఆర్ ఆసరా నాలుగో విడత చెక్కులను డ్వాక్రా గ్రూపు మహిళలకు అందజేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న నారాయణ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం రాకముందు 27 వేల కోట్ల పొదుపు సంఘాల రుణాలు ఉన్నాయని వాటన్నిటిని నాలుగు విడతలుగా జమ చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. హనుమంతునిపాడు మండలానికి నాలుగో విడత రెండు కోట్ల 54 లక్షల ఇరవై ఏడు వేల రూపాయలను జమ చేయడం జరిగిందన్నారు. మహిళలందరూ జగనన్న ప్రభుత్వానికి అండగా నిలిచి వైయస్సార్ ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్క మహిళా కృషి చేయాలన్నారు. జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో బాలినేని వాసన్న దీవెనలతో ఇన్చార్జిగా తాను రావడం జరిగిందన్నారు. ఎంపీపీ గాయం సావిత్రి, మండల అధ్యక్షులు యక్కంటి శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, పీడీసీసీ బ్యాంకు చైర్మన్ వైఎం.ప్రసాద్‌రెడ్డి, కనిగిరి జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, పీసీపల్లి జడ్పీటీసీ ఓకేరెడ్డి, హనుమంతునిపాడు యూత్ అధ్యక్షులు భవనం కృష్ణారెడ్డి, గురు ప్రసాద్, సర్పంచుల సంఘం అధ్యక్షులు సానికొమ్ము మధుసూదన్ రెడ్డి, హెచ్ఎంపాడు సర్పంచ్ రాజారావు, జేసిఎస్ కన్వీనర్ మద్ది తిరుపతయ్య, రైతు విభాగం అధ్యక్షులు సాంబశివారెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులురెడ్డి,వైస్ ఎంపీపీ రుద్రపాటి శోభ,నందనవనం ఎంపీటీసీ నారాయణ స్వామి, కటికల వెంకటరత్నం,మాదిరెడ్డి కొండా రెడ్డి, కనిగిరి ఎంపీపీ దంతులూరి ప్రకాశం,పీసీపల్లి ఎంపీపీ జఫన్యా,పుట్టా రమేష్, కళ్యాణ్,చిన్నిగారి మహేష్, ఇండ్ల హరేంద్ర మరియు తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు

## మేనిఫెస్టోను పూర్తిస్థాయిలో అమలుపరిచిన ఘనత వైసీపీదే

**విశాలాంధ్ర-వెలిగండ్ల :** అక్క చెల్లెల్లమ్మలు జగనన్నకు అండగా నిలవాలని వైసిపి కనిగిరి నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలలో నాలుగో విడత వైయస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఏపిఎం ఎం లక్ష్మీనారాయణ పరివేక్షణలో ఎంపీపీ రామన అధ్యక్షతన నిర్వహించారు. దద్దాల మాట్లాడుతూ, ఒక్క వెలిగండ్ల మండలంలో 520 గ్రూపులకు 5167 మందికి నాలుగు కోట్ల ఇరవై ఒక్క లక్ష 64 వేల రూపాయలు అందించడం జరిగిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి గ్రూపునకు రుణాలకు వడ్డీ కూడా చెల్లించిందని, మేనిఫెస్టోలో పొందుపరిచిన అన్ని పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కుతుందని అన్నారు అనంతరం ఆసరా చెక్కులను అందజేశారు జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, రామన్న తిరుపతిరెడ్డి ,నాగూర్ యాదవ్, జార్జ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు దేవ సహాయం, సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు మండల సచివాలయ కన్వీనర్ పొల్లా సుబ్రమణ్యం, మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, జాలపాలెం సర్పంచ్ శ్యామల కృష్ణారెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన జేమ్స్, దాదా సోమయ్య, పాణ్యం మురళి, బిసి సెల్ అధ్యక్షులు ఏలికా రమణయ్య, సర్పంచులు ఎంపీటీసీలు వైసిపి నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ తాతపూడి నాని, శేఖర్ రెడ్డి, తదితర నాయకులు కార్యకర్తలు, వేలుగు సీసీలు అచ్చయ్య, సరళ ,రత్నకుమారి ,సునీత, గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

## శివరామపురం సచివాలయం తనిఖీ

**విశాలాంధ్ర-తాళ్లూరు :** స్థానిక ఎంపీడీవో కే యుగ కీర్తి మంగళవారం మండలంలోని శివరామపురం గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె సచివాలయానికి సంబంధించిన పలు రికార్డులను పరిశీలించి, సచివాలయ నిర్వహణ, ప్రజల సమస్యల పరిష్కారంలో విధివిధానాలను సిబ్బందికి వివరించారు. సచివాలయ కార్యదర్శి, డిజిటల్ అధికారులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 60 ఏళ్లు పైబడిన వారికి మినహాయింపు ఇవ్వాలి

**విశాలాంధ్ర-ఒంగోలు:** రాష్ట్రంలో 60 ఏళ్లు పైబడిన ఉద్యోగ, ఉపాధ్యాయులు, గర్భిణీలకు మినహాయింపు నివ్వాలని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ముఖేష్ కుమార్ మీనాను ఏపీ టీచర్స్ గిల్డ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే వెంకట్రావు సిహెచ్ ప్రభాకర్ రెడ్డి మంగళ వారం ఓ పత్రికా ప్రకటనలో కోరారు.

## బూచేపల్లిని కలిసిన కేతిరెడ్డి

**విశాలాంధ్ర, దర్శి :** ధర్మవరం వైయస్సార్ సిపి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరమణారెడ్డి మంగళవారం దర్శిలోని మాజీ ఎమ్మెల్యే. దర్శి వైసీపీ సమన్వయకర్త డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాజా రాజకీయాలపై కాసేపు ముచ్చటించుకున్నారు. దర్శి నియోజకవర్గంలోని వైయస్సార్ సీపీకి ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనారిటీ, పేద, బడుగు, బలహీన వర్గాలవారు మద్దతుగా నిలిచారని బూచేపల్లి వివరించారు. వైయస్ జగన్ మోహన్‌రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. బూచేపల్లి కుటుంబానికి అండగా నిలిచి, బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని గెలిపించేందుకు ఉత్సాహంగా ఉన్నారన్నారు. జిల్లా సర్పంచ్ ల సంఘం మాజీ ఉపాధ్యక్షుడు చింతా శ్రీనివాస్‌రెడ్డి, పసుపు గళ్ళు ఉపసర్పంచ్ బిజ్జం జ్యోతి కృష్ణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ షేక్ మదర్ వలి, గూడాల లింగారెడ్డి ,ఏరువ నాగిరెడ్డి, దారం తిరుపతిరెడ్డి, దామా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE VII$^{TH}$ ADDITIONAL DISTRICT JUDGE COURT : : ONGOLE**

**EP No. 626 / 2021**
**IN**
**ARBITRATION CASE NO : 143 / 2019**

**Between:-**
**M/s. Shriram City Union Finance Ltd.,** Ongole
Rep.by its G.P.A. Holder **P. Sreenu Basha,**
S/o. Khasim Khan, aged about 47 years,
**R/o. Ongole.** **D.Hr./Claimant**

**Vs**

**Gummadi Chidambaram** & 3 Others .... **J.Drs./Respondents**

**వేలం ప్రకటన**

ఈ దిగువ తెలుపబడిన షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని పై కోర్టు నందు **తేది. 15-02-2024** న ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టు నందు వేలం వేయబడును. కావున స్థిరాస్థిని వేలంలో పాల్గొని పాడదలచినవారు పై కోర్టు నందు ది. **15-02-2024** న హాజరై వేలం పాడుకొనవచ్చును.

**స్థిరాస్థి షెడ్యూలు:** Prakasam District, Narasarao Pet Registration District, Santha Nuthalapadu Sub District, presently Chimakurthy Sub District, Pallamalli Grama Panchayat and Village accounts. Sy.No.433, and extent of Ac.0.40 cents or 0.16 hectors out of total extent of Ac. 2.73 cents in that 2000sq ft or 1936 sq. yards near D.No.3-80 assessment no. 238 bounded on: **East** : Road, **West** : Property of Gummadi Suryanarayana (Presently Applicants), **North** : Property of Gollapudi Balamma, **South** : Property of Gummadi Suryanarayana (Presently Applicants)
Within these, the site admeasuring an extent of Ac. 0.40 cents or 0.16 hectors and in it constructing RCC building along with all fixtures and fitting appurtenant site therein

**DHR VALUE : 25,00,000/-**
**AMINA VALUE: 20,00,000/-**
**HEARING DATE : 15-02-2024**
**FURTHER HEARING : 22-02-2024**

**పసుమర్తి శ్రీధర్, అడ్వకేట్, ఒంగోలు.**

## రైతు భరోసా కేంద్రంలో సేంద్రీయ కూరగాయల విక్రయం

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి రైతు భరోసా కేంద్రంలో మంగళవారం (ఏపీ సీఎన్ఎఫ్) పురుగుమందు లేని సేంద్రియ వ్యవసాయ ద్వారా పండించిన కూరగాయల విక్రయ కేంద్రాన్ని వ్యవసాయ అధికారులు జ్యోష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతు భరోసా కేంద్రానికి వచ్చిన రైతులు, ప్రజలకు ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన నాణ్యమైన కూరగాయలను విక్రయించి సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కలిగించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు లాభాలు సాధించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్రం ఎంపీఈఓ స్వర్ణ, బాపట్ల వ్యవసాయ కళాశాల ఇంటర్న్ షిప్ విద్యార్థి షేక్ అర్షియా, సేంద్రియ వ్యవసాయ శిక్షకులు ఆంధ్ర నారాయణ, వెలుగొండయ్య, పి తిరుపతయ్య, ఎన్ రవణమ్మ, విజయరాజీ, షేక్ ఖాసింబి ,రమేష్ బాబు, వెంకటనారాయణమ్మ, షేక్ మీరావలి, ఇర్మియ, అనిల్ రైతులు పాల్గొన్నారు.

## 11న గోపీనాథ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరిలో ఈ నెల 11వ తేదీన ఉదయం10 గంటలకు కొత్తూరులో గోపీనాథ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభిస్తున్నట్లు సీనియర్ వైద్యులు దరిశి గోపీనాథ్ మంగళవారం తెలిపారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి, వైసిపి ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డితో పాటు అధికారులు ఆర్డీవో పాలపర్తి జాన్ ఇర్విన్, డిఎస్పి ఆర్ రామరాజు, కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్,వాసవి సత్ర సముదాయ అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు, మాజీ వైస్ చైర్మన్ వివి మనోహర్‌రావు పాల్గొంటారని వివరించారు. గోపీనాథ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అన్ని రకాల వైద్య సేవలు 24 గంటలతో పాటు పేదలకు మెరుగైన సేవలు అందించడం జరుగుతుందన్నారు. కావున కనిగిరి నియోజకవర్గంలోని ప్రజలు ఆసుపత్రి వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు.

## పంటల్లో క్షేత్ర పరిశీలన

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని కొమరోలు, తాటిరెడ్డిపల్లి, బ్రాహ్మణపల్లి, అల్లీనగరం, రెడ్డిచెర్ల గ్రామాలలో గిద్దలూరు సంయుక్త వ్యవసాయ సంచాలకులు డి బాలాజీ నాయక్ మినుము, వేరుశెనగ, పప్పుశెనగ పంటల్లో క్షేత్ర పరిశీలన గావించారు. దీని నివారణకు వేప నూనెతోపాటు ఇమిడాక్లోప్రిడ్ పిచికారి చెయ్యాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న ఎండల తీవ్రత వలన లేత పప్పు శెనగలో బెట్టను తట్టుకునేందుకు ఎకరానికి 1 కిలో 13:0:45 లేదా 2 కిలోల యూరియా పిచికారి చేయాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొమరోలు మండల వ్యవసాయాధికారి, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

# దళారులను ఆశ్రయించి మోసపోవద్దు

విశాలాంధ్ర- టంగుటూరు: పొగాకు రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని టంగుటూరు పొగాకుబోర్డు వేలం నిర్వాహణాధికారి ఎ.శ్రీనివాసరావు తెలిపారు. గత సంవత్సరం పొగాకు రైతులకు మంచి గిట్టుబాటు ధర వచ్చిందని ఈ సంవత్సరం కూడా అదేస్థాయిలో ధర వస్తుందని దళారుల మాటలు నమ్మిమోసపోవద్దు, అంతే కాకుండా పొగాకు బేళ్లను కోల్డ్‌స్టోరేజీలలో నిల్వ చేయడానికి బోర్డు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. టంగుటూరు పొగాకుబోర్డు పరిధిలో 7147 హెక్టారులలో పొగాకుసాగుచేసారని, ఈ సంవత్సరం 9.80 మిలియన్ కిలోగ్రామ్‌ల వరకు పొగాకు కొనుగోలుకు అనుమతి ఉందని తెలిపారు. పొగాకు గ్రేడింగ్ సమయంలో వ్యర్థాలు లేకుండా జాగ్రత్తలు తీసుకుని నాణ్యతప్రమాణాలను పాటించడం ద్వారా అధిక గిట్టుబాటుధర పొందవచ్చునని సూచించారు. కొందరు రైతులు అవగాహనా రాహిత్యము వలన దిగుబడి తగ్గుందని, ముఖ్యంగా తొలకరిలో పంటమార్పిడి చేసుకోవడం వలన కొన్ని తెగుళ్ళు సోకవని చెప్పారు. అన్నీ గ్రామాల రైతులతో చర్చించి త్వరలో పొగాకు వేలం తేదిని ప్రకటిస్తామని తెలిపారు.

## పంటల సాగుపై రైతులకు సూచనలు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఆత్మ ఆధ్వర్యంలో కనిగిరి డివిజన్లో రైతులు సాగు చేస్తున్న పంటలపై కందుకూరు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు పలు సూచనలు చేశారు. శాస్త్రవేత్తలు ప్రసాదరావు, జిల్లా శిక్షణ కేంద్రం అధికారి జి సుధాకర్ రావు, కనిగిరి ఏడిఏ ఈవి రమణ ఆధ్వర్యంలో రైతులకు పలు సూచనలు చేశారు. రైతుల సాగు చేసే కంది ,మినుము, పెసర, వరి, పొగాకు పంటల సాగులో సస్యరక్షణ చర్యలు దిగుబడి పెంచేలా సలహాలు సూచనలు చేశారు. పంటల మేలైన దిగుబడి సాధించేలా సస్యరక్షణ చర్యలతో పాటు కరువు ప్రాంతంలో పంటల సాగుకు చేపట్టాల్సిన అంశాలను వివరించారు. కనిగిరి నియోజకవర్గం లోని 6 మండలాల రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు జ్యోష్ణ, గోపికృష్ణ, రాధా ,వెంకటస్వామి ,రంగ కృష్ణ, ఇతర విస్తరణ అధికారంతోపాటు ఎంపీవోలు రైతు భరోసా కేంద్రం సిబ్బందితో పాటు బాపట్ల వ్యవసాయ కళాశాల ఇంటర్న్ షిప్ విద్యార్థి షేక్ అర్షియా పాల్గొన్నారు.

# ఇంటింటికి కుళాయి పనులు ప్రారంభం

విశాలాంధ్ర-దొనకొండ: గంగదేవిపల్లి ఎస్సీ కాలనీలో జల జీవన్ పథకంలో భాగంగా ఇంటింటికి కొళాయి ఏర్పాటు పనులను సర్పంచ్ ఎగ్గోని కుమారి కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా నేడు కాలనీకి నీటి కొళాయిలు వచ్చాయన్నారు. ఇప్పటికే అన్ని వర్గాల ప్రజలకు జగనన్న ఇచ్చిన హామీలు నెరవేర్చారన్నారు. ఈ సదుపాయం కల్పించి జగనన్నకు, జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మకు, దర్శి నియోజకవర్గం ఇన్‌చార్జీ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డికి సర్పంచ్‌తో పాటు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# మీ కోరికే నన్ను ఎలక్షన్‌లో నిలబెట్టింది

మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి

విశాలాంధ్ర-దొనకొండ: దర్శి నియోజకవర్గం ప్రజల కోరిక మేరకు జగనన్న తమకు మరలా పోటీ చేసేందుకు అవకాశం కల్పించారని, ప్రతి అక్కా చెల్లెలు, అన్నదమ్ములు, రైతుల దీవెనలతోనే ఎలక్షన్ ప్రచారం చేపట్టినట్లు దర్శి నియోజకవర్గం ఇన్‌చార్జీ బూచేపల్లి శివప్రసాదరెడ్డి తెలిపారు. మండలంలోని చందవరం గ్రామంలో ఆయన జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని సోమవారం రాత్రి ప్రారంభించారు. మంగళగిరిలో ఓడి పోయి ఎమ్మెల్సీ తీసుకుని మంత్రి అయిన లోకేష్ ఇప్పుడు మరలా సీయం కుర్చీ కావాలంటున్నాడు. పులి కడుపున పులే పుడుతుందని జగనన్నను చూశాం, లోకేష్ పప్పు కావటంతో చంద్రబాబు ఈ వయసులో అరవాల్సిన దుస్థితి నెలకొందంటూ విమర్శించారు. జగనన్నను ఎదురించే సత్తా ఎవరికి లేదంటూ తెలిపారు. మాట మీద నిలబడే వ్యక్తి జగనన్న అయితే మాట తప్పే వ్యక్తే చంద్రబాబు అని, బాబును ఎవరూ నమ్మటం లేదన్నారు. జగనన్న పాలనలో చందవరంలో రూ.20 కోట్లు నేరుగా వేయగా, మరో పక్క ఇలా డబ్బు వేస్తే అందరూ సోమరిపోతులు అవుతారంటూ చంద్రబాబు చెప్తుంటారు, కానీ వారి నాయకులు, కార్యకర్తలు మాత్రం దొంగచాటుగా జేబులు నింపుకుంటారన్నారు.

మీ అందరి ఆశీస్సులు జగనన్నపై, అదే విధంగా బూచేపల్లి కుటుంబంపై చూపించి రేపటి ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని శివప్రసాదరెడ్డి కోరారు. ముందుగా జడ్పీ చైర్మన్ వెంకాయమ్మ మాట్లాడుతూ బూచేపల్లి కుటుంబం 2004 నుండి చేసిన సేవలను, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని మరలా తన బిడ్డ శివప్రసాదరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో శివన్న సతీమణి నందిని, మామ రమణారెడ్డి, ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ, మాజీ కన్వీనర్ కాకర్ల క్రిష్ణారెడ్డి, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి, సర్పంచ్ వజ్రగిరి రాణి సోలోమన్, ఎంపీటీసీ బివస్ రాజు, ఎగ్గోని క్రిష్ణారెడ్డి, వై.నాగేశ్వరరావు, పిల్లి ఓబులరెడ్డి, డి.చెంచిరెడ్డి, డి.వెంకటేశ్వరరెడ్డి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన పుల్లలచెరువు ఎస్ఐ

విశాలాంధ్ర-పుల్లలచెరువు : నూతన ఎస్సైగా ఎమ్ డి.ఫిరోజ్ ఫాతిమా సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించారు. ఒంగోలు దిశ పోలీస్ స్టేషన్ నుండి పుల్లలచెరువుకు బదిలీపై వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు స్టేషన్ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. విలేకరులతో ఆమె మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తూ అన్ని గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. పోలీసుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ట్రైని ఎస్ఐకి సత్కారం

విశాలాంధ్ర-దర్శి : దర్శి మండలం చెరు కొమ్ముపాలెం గ్రామ ఎస్సి కాలనీలో నూతన ఎస్సైగా ట్రైనింగ్ పొందబోతున్న దళిత మహిళ గంగుల సుభాషిణికి సన్మాన సభ రాష్ట్రదళితసేన దర్శి నియోజకవర్గ అధ్యక్షులు గన్నెపూరి ప్రేమ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులు లంకోసిన పల్లి హెడ్మాస్టర్ ఏల్పుల రాఘవరావు మాట్లాడుతూ అట్టడుగు వర్గంలో కష్టపడి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ కలలను సహకారం అందించి ఉన్నత శిఖరాలకు అందుకొని ప్రకాశం జిల్లా దర్శి మండలం మారుమూల ప్రాంతమైన చెరుకుపాలెం గ్రామానికి మంచి పేరు తెచ్చిన నూతన ఎస్సై ట్రైనింగ్ పొందబోతున్న గంగుల సుభాషిణి వాళ్ల తల్లిదండ్రులు చేసుకున్న పూర్వజన్మ సుకృతం అని ఆయన కొనియాడారు. నూతన ఎస్సై ట్రైనింగ్ పొందబోతున్న తండ్రి వెంకటేశ్వర్లు ఉల్లిపాయలు గ్రామాల ప్రాంతంలో అమ్ముకొని తన కూతుర్ని కష్టపడి చదివించారని వారు అన్నారు. ఇంకా ఎన్నో ఉన్నతమైన స్థానాలకు అంచలం చెలుగా ఎదగాలని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. రాష్ట్ర దళితసేన దర్శినియోజకవర్గ ప్రధానకార్యదర్శి రాచపూడి.మోషే, గోగు వెంకటేశ్వర్లు, దిద్ల రమేష్, ఇత్తడి కాంతారావు, గర్నెపూడి ప్రేమ్ కిషోర్, ఆది శేషయ్య, నూతలపాటి కళ్యాణ్ రావు, వెంకటేశ్వర్లు, నారాయణ, అనంతరం నూతన ఎస్సై ట్రైనింగ్ పొందు తున్న గంగుల. సుభాషిణికి ఘనంగా సత్కరించడం జరిగింది.

## పోలీస్ స్టేషన్‌ను పరిశీలించిన సీఐ

విశాలాంధ్ర-తాళ్లూరు : మండల కేంద్రమైన తాళ్లూరులోని పోలీస్ స్టేషను మంగళవారం దర్శి సిఐ ఎస్.కె షమీ ఉల్లాహ్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్టేషన్ కు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించి, పోలీస్ స్టేషన్ నిర్వహణ తదితర అంశాల గురించి స్థానిక ఎస్సై వైవి రమణయ్య ను అడిగి తెలుసుకున్నారు. తదుపరి పోలీస్ స్టేషన్ నిర్వహణ, శాంతి భద్రతల కాపాడలలో చేపట్టవలసిన విధివిధానాలు, తదితర అంశాలపై సిబ్బందికి తగిన సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై వైవి రమణయ్య ,ఏఎస్ఐ మోహన్‌రావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## యద్దనపూడి ఎంపీడీవోగా శివ సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర - యద్దనపూడి : యద్దనపూడి మండలం ఎంపీడీవోగా వి.శివ సుబ్రహ్మణ్యం బాధ్యతలు చేపట్టారు. గతంలో గుంటూరు జిల్లా అచ్చంపేటలో పనిచేసే బదిలీపై యద్దనపూడి రాగా ప్రస్తుతం ఇక్కడ పనిచేసిన కృష్ణకుమారి నెల్లూరు జిల్లా వెళ్లారు.ఈ సందర్భంగా ఈవో పీఆర్డీ శ్రీనివాసరావు,కార్యాలయ సిబ్బంది,పంచాయితీ కార్యదర్శి ఆయనకు అభినందనలు తెలిపారు.

## యద్దనపూడి వీఆర్ఏ మృతి

విశాలాంధ్ర - యద్దనపూడి : యద్దనపూడి గ్రామ వీఆర్ఏగా పని చేస్తున్న షేక్ మీరా సాహెబ్ (60) అనారోగ్యంతో మృతి చెందినాడు. ఆయన మృత దేహాన్ని ఇంచార్జి తహసిల్దార్ విష్ణు సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపి మట్టి ఖర్చులకు రూ.25, వేలును అందజేశారు.ఆయనకు భార్య ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.ఆయన మృతదేహాన్ని సీనియర్ అసిస్టెంట్ భాస్కరరావు,వీఆర్వో సంఘం మండల అధ్యక్షులు మేక అశోక్,మస్తాన్,దయాకర్,కిషోర్ తదితరులు నివాళులర్పించారు.

## కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి

విశాలాంధ్ర - చీరాల : కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి సాధ్యమని,రాహుల్‌ని ప్రధాని,షర్మిలను ముఖ్యమంత్రి చేసేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు సైనికులవలే పనిచేయాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి దేవరపల్లి రంగరావు అన్నారు.చీరాల గడియార స్తంభం సెంటర్ వద్ద గల జేజేసి కాంప్లెక్స్‌లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయాన్ని దేవరపల్లి రంగరావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవరపల్లి రంగరావు మాట్లాడుతూ రాహుల్‌ని ప్రధాని చేసేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలన్నారు. మనుషుల మధ్య విభేదాలు సృష్టించే పాలకులను సాగనంపేందుకు ప్రతి కార్యకర్త కృషిచేయలన్నారు.కాంగ్రెస్ పార్టీ మహా సముద్రమని ఎందరు నాయకులు వచ్చిన కలుపుకుని పోతామని కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చేందుకు కృషి చేస్తామన్నారు.బుధవారం బాపట్లలో జరిగే షర్మిల యాత్రను జయప్రదం చెయ్యాలని,కాంగ్రెస్ పాలనలో సువర్ణాంధ్ర ప్రదేశ్‌గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసారన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పెరిగి పోయిందని రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే షర్మిలను ముఖ్య మంత్రి చెయ్యాలని కాంగ్రెస్ పాలనలోనే రాష్ట్రం,దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు బండ్లమూడి విజయ్ కుమార్,అంబటి పుష్పరాజు,అలిమ్ బాబు,మణి బాబు,పేర్లి బుజ్జి రాజు,రహమత్ అలీ,హని గ్రేస్ తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యులను మోసగించిన మోడీ

**జెబీ శ్రీధర్**

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : నరేంద్ర మోడీ కేంద్రంలో అధికారంలోకి రావటానికి వందలాది అబద్దాలు ఆడి అధికారం చేపట్టిన తర్వాత దేశ ప్రజల మధ్య కులాల కుమ్ములాటలు పెట్టి విభజించు పాలించు అనే సూత్రాన్ని అమలు చేస్తూ ఎస్సీ, ఎస్టీల పట్ల చిన్నచూపు చూస్తున్నారని సీపీఐ పార్టీ సీనియర్ నాయకులు జెల్డి భాగ్య శ్రీధర్ తెలిపారు. మంగళవారం సీపీఐ జిల్లా పార్టీ కార్యాలయం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విడిపోయిన తర్వాత విభజన హామీలు రాష్ట్రానికి ప్రత్యేక హోదా 10 సంవత్సరాలో ఇస్తామని ప్రకటించారన్నారు. విశాఖ రైల్వే జోన్ ఉత్తరాంధ్రకి రాయలసీమ ప్రత్యేక ప్యాకేజీ,కడప ఉక్కు కర్మాగారం అంటూ అమలుకాని హామీలు ఇచ్చి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేయటం జరిగిందన్నారు. కేంద్రంలో అధికారం కోసం యువతకి సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ద్వారా నిరుద్యోగ సమస్య తీరుస్తానని,నల్లధనం వెలికితీసి కుటుంబానికి రూ.15 లక్షలు జమ చేస్తానని అంటూ అధికారంలోకి వచ్చి ప్రవేశపెట్టిన నాలుగు బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్‌కి అన్యాయం చేస్తూ వారం రోజుల క్రితం జరిగిన ఐదో బడ్జెట్లో కనీసం ఆంధ్ర ఊసే ఎత్తకుండా పూర్తిచేసిన నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీలు,యువత తగిన గుణపాఠం రానున్న ఎన్నికల్లో చెప్పాలని ప్రజలను కోరారు.అనంతరం సీపీఐ కార్యాలయంలో డి.హెచ్.పి.ఎస్ దళిత హక్కుల పోరాట సమితి 2024 నూతన సంవత్సర డైరీని యువజన సేవా సంఘం ఉపాధ్యక్షులు కొప్పర వినయ్ రాజుతో కలిసి డైరీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి బక్క రామకృష్ణారెడ్డి,ఏ.శ్రీనివాసరావు,అశోక్,జలీల్, జిలాని పాల్గొన్నారు.

## వేసవికి ముందే తాగు నీటి కష్టాలు : వేగేశన నరేంద్రవర్మ

విశాలాంధ్ర - బాపట్ల : వేసవికాలం రాకముందే తాగునీటి కష్టాలు మొదలయ్యాయని టిడిపి ఇన్చార్జి వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. పట్టణములోని మంచినీటి చెరువును మంగళవారం వేగేశన నరేంద్రవర్మ నాయకులతో కలిసి వెళ్లి పరిశీలించారు. నరేంద్ర వర్మ మాట్లాడుతూ వేసవి కాలం ప్రారంభం కాకాముందే త్రాగు నీటి కష్టాలు ఇప్పుడే ఇలా ఉంటే రాబోయే రోజుల్లో వర్ణనాతీతమన్నారు. బాపట్ల మున్సిపాలిటీ అధికారులు, నీటి సరఫరా ఇంజినీరింగ్ విభాగం అధికారాలులు ముందుచూపు లేకుండ నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలెనే నేడు ఈ దుస్థితి వచ్చిందన్నారు. పేరుకేమో జిల్లా తెచ్చాము అని గొప్పలు చెపుతున్న నాయకులు ఇప్పటి వరకు రెండో మంచినీటి చెరువును ఎందుకు ఏర్పాటు చేయలేకపోయారు అని ప్రశ్నించారు. తాత జయ ప్రకాష్ నారాయణ, తోట నారాయణ, గొలపల శ్రీనివాస రావు, విన్నకోట విరయ్య నాయుడు, పసుమర్తి యలమంద, బొడ్డు గోవింద్,దార అశోక్,యవల శ్రీనివాస రావు,చాప సోమయ్య, మస్తాన్ వలి, ఏసోబు, ఖాన్, రాఘవేంద్ర, చివుకుల దుర్గాప్రసాద్ శాస్త్రి, సోమ శేఖర్, జీవన్ పాల్గొన్నారు.

# మాదిగలను మరోసారి మోసం చేయొద్దు

**సుజన్ మాదిగ**

విశాలాంధ్ర-ఒంగోలు : మాదిగలను మరొకసారి మోసం చేయవద్దని, జనాభా ధామాషా ప్రకారం, సీట్లు కేటాయించాలని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుజన్ మాదిగ అన్నారు.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు మాజీ ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ను కలిసి, ప్రకాశం జిల్లాలో మాలల కంటే మాదిగలు జనాభా ప్రకారం ఎక్కువ అని, 2011 ప్రభుత్వ జనాభా లెక్కల ప్రకారం ఒక లక్ష 67 వేల మంది మాదిగలు ఎక్కువని, కానీ కేవలం జనాభా మాత్రమే ఎక్కువ కానీ, మాదిగలను కేవలం ఓటర్ల గానే చూస్తున్నారు కానీ, నాయకత్వం వైపు తీసుకెళ్లడం లేదని ఆయన జనార్ధన్ తో అన్నారు. ప్రకాశం జిల్లాలో మూడు ఎస్సీ రిజర్వుడు స్థానాలు ఉంటే, సంతనూతలపాడు మాలలకు కేటాయించారని, అదేవిధంగా కొండెపి మాలలకు కేటాయించారని, ఇక గెలవలేని సీటు ఎర్రగొండ పాలెం మాదిగలకు కేటాయించడం వెనక పెద్ద కుట్ర ఉందని, అంటే రేపు రాబోయే ప్రభుత్వంలో జిల్లాలో మాదిగలకు స్థానం లేకుండా చేస్తున్నారని, ఆయన వివరాలతో సహా జనార్ధన్ కు చూపించారు. గతంలో సంతనూతలపాడుకు మాదిగల్లో పాలపర్తి డేవిడ్ రాజు నిలబడితే గెలిపించామని, అదేవిధంగా ఆదిమూలపు సురేష్ నిలబడితే గెలిపించామని ఎందుకు మీరు సంతనూతలపాడు టికెట్‌ను మాదిగలకు కేటాయించడం లేదని ఆయన అడిగారు. ఈ జిల్లాలో తప్పనిసరిగా జనాభా దామాషా ప్రకారం మాదిగలకు రెండు సీట్లు కేటాయించాలని, సంతనూతలపాడు, కొండెపి రెండు నియోజకవర్గాల్లో ఒక మాదిగకు అవకాశం కల్పించాలని, జనార్ధన్‌తో అన్నారు. అందుకు దామచర్ల జనార్ధన్ మాదిగ సంక్షేమ పోరాట సమితి నాయకులతో మాట్లాడుతూ, రాబోవు ఎన్నికల్లో మాదిగలకు సముచిత స్థానం కల్పిస్తామని, తప్పనిసరిగా రాష్ట్ర నాయకత్వం తో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. నాయకులు ఇత్తడి కుమార్, జయ కుమార్, అభిషేక్, శేఖర్, విజయరాజు, యోహాను పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర- టంగుటూరు: మండలంలోని యం.నిడమానూరు గ్రామములో సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేసారు. గ్రామములోని జగనన్న ఇళ్లస్థలాల కోసం ఏర్పాటు చేసిన భూమిని ఒంగోలు ఆర్డీఓ విశ్వేశ్వరరావుతో కలసి కలెక్టర్ దినేష్‌కుమార్ పరిశీలించారు. అనంతరం గ్రామ సచివాలయంలో పలు రికార్డులు తనిఖీ చేసారు, నవరత్నాలు పథకంలో భాగంగా అందుతున్న సేవల తీరు గురించి సచివాలయానికి వచ్చిన ప్రజలను అడిగి ఆరాతీసారు. తానే స్వయంగా ఓ లబ్దిదారులకి యన్‌పిఐ రిజిస్ట్రేషన్ చేసారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీహరి, విఆర్వో కొండలరావు, పంచాయితీ కార్యదర్శి సుబ్బయ్యా, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా స్పెల్ బీ పోటీలు

విశాలాంధ్ర - చీరాల : విద్యార్థులలో జ్ఞాపక శక్తి పెరగడానికి స్పెల్ బి పోటీలు దోహదం చేస్తాయని స్కూలు సైన్స్ ఉపాధ్యాయులు వి.ప్రభాకర రావు అన్నారు. కస్తూరిబా గాంధీ మునిసిపల్ గర్ల్స్ హైస్కూల్ చీరాల పాఠశాలలో 8,9తరగతి విద్యార్థులకు సైన్స్ సబ్జెక్టులో స్పెల్ బీ పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు.

## ఎన్నికల నిర్వహణకు సమాయత్తం కావాలి

విశాలాంధ్ర - వేమూరు : రానున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు అధికారులు సమాయత్తం కావాలని వేమూరు నియోజకవర్గ ఎన్నికల అధికారి వసంత రాయుడు తెలియజేశారు.మంగళవారం మండల పరిషత్ కార్యాలయ మీటింగ్ హాల్లో సెక్టార్ అధికారులు,వివిధ శాఖల అధికారులతో ఎన్నికల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెక్టార్ అధికారులు తమ పరిధిలో ఉన్నటువంటి పోలింగ్ బూత్‌లను పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలన్నారు. సామరస్య వాతావరణంలో ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకుని తరువుగా ఉండాలని సూచించారు. పోలీస్ సిబ్బంది సమస్యాత్మక గ్రామాలపై దృష్టి సారించాలన్నారు. ఎటువంటి అవరోధాలు తలెత్తకుండా ఎన్నికలు సజావుగా జరిపించే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులకు, సెక్టార్ అధికారులకు పలు అంశాలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వేమూరు, చుండూరు సిఐలు రామకృష్ణ, శ్రీనివాస్‌లు, ఐదు మండలాల ఎంపీడీవోలు, తాసిల్దారులు, ఎస్సైలు, పాల్గొన్నారు.

# అట్టహాసంగా జగనన్న సురక్ష

విశాలాంధ్ర-కంభం : పట్టణంలోని సచివాలయం ఒకటిలో మంగళవారం సర్పంచ్ పల్నాటి బోడయ్య ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. తొలుత ఎంపీపీ చేగిరెడ్డి తులసమ్మ జగనన్న సురక్షను ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ, సీఎం జగన్ ఇలాంటి కార్యక్రమం చేపట్టడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఇలాంటి కార్యక్రమం చేపడుతున్నారన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటే రాష్ట్రం, దేశం శుభిక్షంగా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి ప్రజలను తన సొంత బిడ్డ లాగా చూసుకుంటూ, అందరూ ఆరోగ్యంగా ఉండాలని జగనన్న సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టారన్నారు. ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలంటే తిరిగి ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని పిలుపు నిచ్చారు. బోడయ్య మాట్లాడుతూ, ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఆరోగ్య శాఖలో 53 వేల ఉద్యోగాలు ఇచ్చి, ఉద్యోగ భద్రత కల్పించిన ఘనత మన ముఖ్యమంత్రి జగన్ దేనన్నారు. ఉప సర్పంచ్ సయ్యద్. ఖాసిం మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్న ఆలోచనతో జగన్ ఆరోగ్య సురక్ష ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్టు తెలిపారు. అనుభవం కలిగిన ఐదుగురు వైద్యులు అందుబాటులో ఉండి, రోగులకు వైద్యం అందించి, మందులు ఇవ్వటం జరుగుతుందన్నారు. డాక్టర్లు ఎ. సతీష్ బాబు - జనరల్ మెడిసిన్, ఆంజనేయులు-గైనకాలజిస్ట్, శ్రావ్య -ఆప్తమాలజిస్ట్, అక్తర్ రసూల్ -ఎంబిబిఎస్, సతీష్ -ఆయుర్వేదిక్ వైద్యసేవలందించారు. ఈ సందర్భంగా కొంతమందిని మెరుగైన వైద్యం కోసం సిఫారసు చేశారు. ఇంచార్జ్ ఎంపీడీవో బి. విజయలక్ష్మి, గ్రామపంచాయతీ కార్యదర్శి దేవరశెట్టి. బ్రహ్మయ్య, సచివాలయ కార్యదర్శి షేక్. ఖాదర్ వలీ, ఎంపీటీసీలు ఎ .ప్రదీప్ ఆనంద్, ఎస్ఎండి రఫీ, ఇమ్మడి. నాగరాజు, సచివాలయ కన్వీనర్లు డిష్ మున్నా, కదం. శ్రీనివాసులు,అంగం నాగేశ్వరావు, పాప రమణారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ నబి సాహెబ్(బాషు)వైసిపి సీనియర్ నాయకులు,చేగిరెడ్డి.ఓబుల్ రెడ్డి.షేక్. రసూల్ వార్డు మెంబెర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై సీఎం సానుకూలం

విశాలాంధ్ర-మార్కాపురం: విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిక్షణం సానుకూల దృక్పథంతో వ్యవహరిస్తున్నారని ఎంఎస్ ఎంఇ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ బద్రీనాథ్ అన్నారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఐ బాల సుబ్బారావు ఆధ్వర్యంలో ఉద్యోగులతో రాష్ట్ర ఎంఎస్ ఎంఇ కార్పొరేషన్ డైరెక్టర్ మేడా బద్రీనాథ్ ఆత్మీయ సమావేశం మంగళవారం స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో జరిగింది. బద్రినాథ్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో అమలు జరగని విధంగా ఆంధ్ర రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని, వాటి ఫలితంగానే నేడు పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని అన్నారు. సాంకేతిక పరమైన కారణాలతో విశ్రాంత ఉద్యోగులకు సకాలంలో పెన్షన్ అందడం లేదని, అయితే ఈ సమస్యకు త్వరలోనే ప్రభుత్వం నుండి పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. కరోనా సమయంలో కూడా పేదలకు ఎక్కడ ఆగకుండా సంక్షేమ పథకాలు ద్వారా నిధులను నేరుగా తమ తమ అకౌంట్ లోకి జమ కావడం జరిగిందని గుర్తు చేశారు. అందువల్లనే కరోనా కాలంలో ముఖ్యంగా పేదలు అట్టడుగు వర్గాలు ఆర్థిక సమస్యల నుండి గట్టెక్కడం జరిగిందని గుర్తు చేశారు. సుదీర్ఘకాలం పాటు వివిధ ప్రభుత్వ శాఖలలో సమర్థవంతంగా బాధ్యతలను నిర్వర్తించి పదవి విరమణ పొందిన ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వానికి బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు. నాడు నేడు ద్వారా విద్యారంగంలో సీఎం జగన్ ప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. ఫలితంగా నేడు కార్పొరేట్ సంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థలు రూపుదిద్దుకున్నాయని గుర్తు చేశారు. ఒకప్పుడు ఆంగ్ల భాష అంటే ఉన్నత వర్గం వారికే దక్కేదని, అయితే నేడు ముఖ్యమంత్రి పేద విద్యార్థులకు కూడా ఆంగ్ల బోధన జరగాలనే మహోన్నతమైన లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్నారని, దీనివల్ల నేడు రాష్ట్రంలో లక్షల సంఖ్యలో ఆంగ్ల భాష మాట్లాడగలుగుతున్నారని ఆయన గుర్తు చేశారు. ఆంగ్ల భాషను నేర్చుకోవడం ద్వారా జాతీయంగా, అంతర్జాతీయంగా అనేక ఉన్నతమైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో వైద్య సదుపాయాలను ప్రజల ముంగిట్లోకి తీసుకెళ్లిన ఘనత జగన్ దే అన్నారు. గ్రామస్థాయిలో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి తద్వారా 525 పైగా వివిధ ప్రభుత్వ సేవలను సులభ తరమైన రీతిలో ప్రజలకు అందించడం జరుగుతుందని అన్నారు. ఉదయం దరఖాస్తు చేసుకుంటే సాయంత్రానికి సర్టిఫికెట్ ఇంటికి చేరుతుందని అన్నారు. ప్రజలకు పారదర్శకమైన పాలన అందుతుందని బద్రీనాథ్ అన్నారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఐ బాల సుబ్బారావు, ఆఫీసర్స్ క్లబ్ అధ్యక్షులు శంకర్, సంఘం నాయకులు పాలెం చెంచయ్య తదితరుల ఆధ్వర్యంలో మేడా బద్రీనాథ్ కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

# ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

## దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ

విశాలాంధ్ర-మార్కాపురం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగులకు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసీ చైర్మన్ డాక్టర్ ఎం షంషీర్ అలీబేగ్, సబ్ కలెక్టర్ రాహుల్ మీనా పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ కార్యాలయంలో విభిన్న ప్రతిభావంతులు,వయోవృద్ధులకు ఉపకరణముల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు, జిల్లా మేనేజర్ జి అర్చన అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు,వయో వృద్ధులు సహాయ సంస్థ చైర్మన్ కుమారి ముంతాజ్ పటాన్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. సబ్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తూ అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తుందన్నారు. ఏఎంసీ చైర్మన్ డాక్టర్ షంషీర్ అలీ భేగ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అట్టడుగు వర్గాల సమస్యల పరిష్కారం కోసం అవిరళ కృషి చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా దివ్యాంగుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో మానస దృక్పథంతో వ్యవహరిస్తుందని అన్నారు. చైర్మన్ ముంతాజ్ పఠాన్ మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దివ్యాంగులకు చేస్తున్న పథకాలను వివరించారు. అందరూ సంఘటితమై ముఖ్యమంత్రికీ ఆశీర్వదించాలని కోరారు. సభాధ్యక్షురాలు అర్చన మాట్లాడుతూ 2020లో కేంద్ర ప్రభుత్వ సంస్థ అలింకో వారు మార్కాపురంలో ఉపకరణాలకు 157మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. వారందరికీ బ్యాటరీ ట్రై సైకిళ్ళు, వీల్ చైర్స్, చంకకర్రలు చెవిటి మిషన్ లు ను ఉచితంగా అందచేశామన్నా రు. విశిష్ట అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, ఏఎంసి డైరెక్టర్ లు పి ఎల్ పి యాదవ్, డాక్టర్ సయ్యద్ మక్బూల్ బాషా, ఉటుకూరి సురేష్,ఎంపిపి పోరెడ్డి అరుణా చెంచిరెడ్డి, డివిజనల్ అభివృద్ధి అధికారి బి వి ఎస్ సాయి కుమార్ ,ఎంపీడీఓ తోట చందన తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులుతో పాటు అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

## 'దద్దాల' ఇన్‌చార్జి మాత్రమే.. అభ్యర్థికాదు

- వేచి చూద్దాం.. తొందరపడి పార్టీ మారొద్దు
- కార్యకర్తలతో కదిరి బాబురావు
- స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగాలని కదిరి వర్గీయుల పట్టు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : వైసీపీ అధిష్ఠానం కనిగిరి నియోజకవర్గానికి దద్దాల నారాయణ యాదవ్‌ను సమన్వయకర్తగా మాత్రమే నియమించిందని అభ్యర్థి కాదని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నాయకులు కదిరి బాబురావు అన్నారు. మండలంలోని తొన సొంతగ్రామమైన శీలంవారిపల్లికి కదిరి బాబురావు వచ్చారన్న విషయం తెలుసుకున్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ఆయన మంగళవారం క్యాంపు కార్యాలయంలో మాట్లాడారు. అధిష్ఠానం వైకాపా అభ్యర్థిని ప్రకటించలేదని చెప్పారు. అభ్యర్థిగా తానే ఉండవచ్చుని, బుర్ర మధుసూదన్ యాదవ్ ఉండవచ్చుని పేర్కొన్నారు. మార్పులు, చేర్పులు ఉంటాయని, గెలిచే వారినే ఎంపికచేసే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయని అన్నారు. అధిష్ఠానం ఎవరు మంచి వ్యక్తి, గెలిచేది ఎవరనేది అన్ని తెలుసని తెలిపారు. వారం పది రోజుల్లో వేచిచూద్దామని అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉండాలన్నారు. తొందరపడి ఎవరూ పార్టీలు మారరాదని నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు సూచించారు. సమావేశానికి హాజరైన వారిలో అత్యధికమంది స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తే తప్పక గెలుస్తారని వారన్నారు. ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులు, మంచితనం అన్ని సామాజిక వర్గాల్లో మంచిపేరు ఉందని, తప్పక గెలవచ్చని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి 'దద్దాల' పరిచయ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : కనిగిరి వైసీపీ ఇన్‌చార్జిగా నియమించిన దద్దాల నారాయణ యాదవ్ పరిచయ కార్యక్రమం బుధవారం సీఎస్‌పురంలోని రహిమాన్ కల్యాణమండపంలో జరుగునని, వైసీపీ మండల అధ్యక్షులు భువనగిరి వెంకటయ్య, జడ్పీటీసీ మేకల శ్రీనివాసులు యాదవ్ వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ పరిచయ కార్యక్రమానికి మండలంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వైయస్ఆర్ అభిమానులు ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. పాలగుళ్ల మల్లికార్జునరెడ్డి, ముత్యాల నారాయణరెడ్డి, పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, యూత్ అధ్యక్షులు రమణయ్య, అద్దంకి రమణయ్య, బత్తుల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రెండో వార్డులో బూచేపల్లి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-దర్శి : మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో మంగళ వారం వైసీపీ ఇంచార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. జడ్పీ చైర్‌పర్సన్ వెంకాయమ్మ వార్డులో గడపగడపకు తిరిగి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పలుచోట్ల కరెంటు తీగలు మార్చాలని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. మరికొందరు సంక్షేమ పథకాలు రావట్లేదం టూ తెలియజేశారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని ఆయన అధికా రులకు ఆదేశించారు. మరి కొంత మందికి ఆర్థిక సహాయం అందజేశారు. దర్శి కొత్తపాలెంలో బూచేపల్లిని గజమాలతో సత్కరించారు. వైస్ ఎంపిపి సోమదుర్గారెడ్డి, కొరివి మునసయ్య, మాజీ ఎ ఎం సి చైర్మన్ వెంకటరెడ్డి, సద్ది పుల్లారెడ్డి, కెవి రెడ్డి, కేసరి రాంగోపాల్ రెడ్డి, మారం శ్రీనివాసరెడ్డి, శీలం శ్రీనివాసరెడ్డి, వెన్నపుస బాపిరెడ్డి పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రాక్టికల్స్ సమర్థవంతంగా నిర్వహించాలి

విశాలాంధ్ర - బాపట్ల : ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలను అధికారులు సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు. ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలపై మంగళవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా స్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ఈనెల 11 నుంచి 20వ తేదీ వరకు జిల్లాలో జరుగుతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. 13 కేంద్రాలలో ప్రాక్టికల్స్ నిర్వహిస్తున్నామన్నారు. 8,175 మంది విద్యార్థులు హాజరవుతారన్నారు. ప్రాక్టికల్స్ నిర్వహణపై పర్యవేక్షణ అధికారులను నియమించాలని ఆర్ఐవోను ఆదేశించారు. ప్రాక్టికల్ పరీక్షలకు విద్యుత్ అంతరాయం లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మార్చి 1వతేదీ నుంచి ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు సమగ్ర ప్రణాళిక రూపొందించుకోవాలని అధికారులకు ఆయన మార్గ నిర్దేశం చేశారు. విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా ఏర్పడకుండా ఆర్టీసీ బస్సులు సకాలంలో నడపాలని ఆయన సూచించారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి పి.వెంకటరమణ, ఇంటర్మీడియట్ బోర్డ్ ఆర్ఐఓ యర్రయ్య, వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్.విజయమ్మ, ఆర్టీసీ ఆర్ఎం తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన జిల్లా యువజన విభాగ్ జాయింట్ సెక్రెటరీ

విశాలాంధ్ర-చీమకుర్తి : రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు, సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ మేరుగు నాగార్జునని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించిన చీమకుర్తి పట్టణానికి చెందిన ప్రకాశం జిల్లా యువజన విభాగం జాయింట్ సెక్రెటరీ మోగిలిశెట్టి వెంకటేశ్వర్లు, చీమకుర్తి మండల జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ గోపిరెడ్డి ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.

## 'సైకో జగన్‌ను ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధం'

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ముఖ్య మంత్రి సైకో జగన్‌ను ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నా రని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. సీఎస్‌పురంలోని పామూరు రోడ్డులో లేఅవుట్‌లో టీడీపీ మండలస్థాయి విస్తృతస్థాయి సమావేశం మంగళవారం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ వైసీపీ పాలనలో ప్రజలు విసుకుచెందారన్నారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని అన్ని వర్గాల ప్రజలు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. టీడీపీ, జనసేన వచ్చే ఎన్నికల్లో అఖండ విజయం సాధిస్తుందన్నారు. వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యమని తెలిపారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామన్నారు. టీడీపీ విజయానికి ఇప్పటి నుంచే నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలన్నారు. బి వెంకటేశ్వర్లు, పెదఅల్లూరయ్య, రాజశేఖర్, మాలకొండయ్య, మల్లికార్జునరావు, ఎస్‌కె అబ్దుల్లా, పి రవికుమార్, నరసయ్య, షేక్ రజ్జబ్‌బాషా, చిన్న, యేసురత్నం, జె శ్రీనివాసులు, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## 200 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మండలం లోని జేబీకే పురం గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో నాటు సారా స్థావరాలపై మంగళవారం పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా నాటు సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 200 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. అనంతరం నాటు సారా అమ్ముతున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకొని,11 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై బి నరసింహారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

చేయిచేయి కలుపుదాం.. జనసేన-టీడీపీ

## ఉమ్మడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేద్దాం

విశాలాంధ్ర - బాపట్ల : చేయి చేయి కలపి జనసేన,టీడీపీ ఉమ్మడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వేగేశన నరేంద్ర వర్మ అన్నారు.జాతీయ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ సంయుక్తంగా ఇంటింటికి తెలుగుదేశం మీ మాట నా బాట,జనసేన టిడిపి జనబాట కార్యక్రమం నియోజకవర్గంలోని బాపట్ల మండలం కొండుబోట్లవారిపాలెం,పట్టణము నరాలశెట్టివారిపాలెం రోడ్డులో తెదేపా,జనసేన పార్టీ నాయకులతో కలిసి వెళ్లి టిడిపి, జనసేన ఉమ్మడి మినీ మేనిఫెస్టో ను మహిళామణులకు వివరించారు.అనంతరం తన గురించి వివరించే పుస్తకం మరియు చీర, చేతి సంచి ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు.ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ తల్లికి వందనంపేరుతో మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి రూ 15వేలు అందజేయటం జరుగుతుందన్నారు. ఆడబిడ్డ నిధి నుంచి 18ఏళ్ళు నిండిన ప్రతి స్త్రీకి నెలకు రూ.1500లు అందజేయటం జరుగుతుందన్నారు.దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3గ్యాస్ సిలెండర్లు ఇవ్వటం జరుగుతుందన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం ఏర్పాటు చేస్తామన్నారు.జనసేన పార్టీ కో-ఆర్డినేటర్ నామన శివన్నారాయణ మాట్లాడుతూ అరాచక పాలను సాగనంపి అభివృద్ధి,జనసేన,టిడిపి సంక్షేమ పాలనను స్వాగతించాలన్నారు. సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడిన తర్వత కొండు బొట్లవారిపాలెంలోని రజక కాలనీలో సిమెంట్ రోడ్డులు ఏర్పాటు చేస్తామన్నారు.అవినీతి పరుడైన స్థానిక ఎమ్మెల్యే,ఇసుక బకాసురుడును భూ స్థాపితం చేసే రోజులు దగ్గర పడ్డాయన్నారు. నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ సేఫ్టీపై అవగాహన

విశాలాంధ్ర - వేటపాలెం : సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి చీరాలలో 35వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీపై విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించి నట్లు కళాశాల సెక్రెటరీ వనమా రామ కృష్ణారావు,కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావులు మంగళవారం ప్రకటనలో తెలియజేశారు.ఈ అవహగన సదస్సులో డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ ఆర్ సురేష్,చీరాల యూనిట్ ఆఫీస్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి.రామకృష్ణా రెడ్డి,అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి.కిషోర్ బాబు,డాక్టర్ ఎ.నరేంద్రలు పాల్గొన్నట్లు కళాశాల ప్రధాన అధ్యాపకులు డాక్టర్ మొయిద వేణుగోపాలరావు తెలిపారు.సదస్సులో జిల్లా రవాణా శాఖ జిల్లా అధికారి ఆర్.సురేష్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని,ఫోర్ వీలర్ వాహనదారులు సీట్ బెల్ట్ ను పెట్టుకోవాలన్నారు. ట్రాఫిక్ నియమాలు,రోడ్ సైడ్ ట్రాఫిక్ సింబల్స్ పై ఇమేజస్‌ను ప్రదర్శిస్తూ అవగాహన కల్పించారు.విద్యార్థులు రోడ్డు భద్రతా నియమాలను సక్రమంగా పాటించాలని,సిగ్నల్స్‌ను అనుసరించాలని,మద్యంతాగి, సెల్ ఫోనులో మాట్లాడుతూ,వాహనాలను నడపరాదని, అతివేగంగా వాహనాలను నడపరాదని, నియమాలను పాటించకుండా వాహనాలను ఓవర్ టేక్ చేయరాదని, పాదచారులు జీబ్రా క్రాసింగ్ లైన్ల మీదుగా మాత్రమే రోడ్డు దాటాలని,పరిమితికి మించి ఆటోలలో ప్రయాణించరాదని తెలిపారు డాక్టర్ ఎ.నరేంద్ర మాట్లాడుతూ ప్రమాదం జరిగిన మొదటి గంటలోగా క్షతగాత్రులను ఆసుపత్రిలో చేర్పించాలని,దాని వలన వారిని ప్రాణాపాయం నుండి రక్షించవచ్చన్నారు. ఆర్.వి.రమణ మూర్తి, డాక్టర్ డి.జ్యోతి స్వరూప్,ఫిజికల్ డైరెక్టర్ అన్నం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## పంట రుణాలు 10 శాతానికి పెంచాలి

విశాలాంధ్ర - బాపట్ల : వ్యవసాయ రంగంలో పంట రుణాలను 10 శాతానికి పెంచి రైతులకు పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు.పిడిసిసి బ్యాంక్ జిల్లా స్థాయి కమిటీ సమావేశం మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగింది. జిల్లాస్థాయి కమిటీలో చర్చించిన అంశాలను ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పారు. రైతులకు పంట రుణాలు పెంచాలని కలెక్టర్ అన్నారు. ధాన్యం, వేరుశనగ, జొన్న, మొక్కజొన్న, మినుము, పొగాకు,కంది పంటలకు రుణాలు పెంచాలని ప్రతిపాదించారు. ఉద్యాన పంటల కు రుణాలు పెంచాలని సూచించారు. ఆక్వా సాగులో మత్స్యకారులకు గతంలో ఇస్తున్న రుణాల పరిమితిని కొనసాగించాలని సూచించారు. పిడిసిసిబ్యాంక్ సీఈవో టి.కృష్ణవేణి,ఎల్.డి.ఎం శివకృష్ణ, వ్యవసాయ శాఖ ఇంచార్జి జెడి నిర్మల, మత్స్యశాఖ అధికారి పి.సురేష్, హనుమంతరావు,ఉద్యానవన శాఖ ఏడి జెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే విజేతలకు సత్కారం

విశాలాంధ్ర-ఒంగోలు : ఈ నెల 4న బాపట్లలో జరిగిన ఇంటర్ స్టేట్ ఇన్విటేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో సీకోకాయ్ కరాటే ఇంటర్నేషనల్, ఏపి విద్యార్థులు ఓవరాల్ చాంపియన్సిప్ విజేతగా నిలిచింది. జిల్లా సంఘ కార్యదర్శి నల్లూరి మోహన్ రావు నేతృత్వంలో 120 విధ్యార్థులు పాల్గొన్నారు. దీనిలో ఒంగోలుకి చెందిన శ్రీప్రతిభ, గురుదత్త విద్యార్థులు మరియు జిల్లా అసోసియేషన్ విధ్యార్థులకు 6 మందికి గోల్డ్ మెడల్స్, 4 సిల్వర్ మెడల్స్, 2 బ్రాంజ్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా ప్రతిభ కాలేజీలో అభినందన సభ జరిగింది. చైర్మన్ నల్లూరి వేంకటేశ్వర్లు విజేతలకు అభినందనలు తెలిపారు. డాక్టర్ గుండవరపు రాఘవరావు, ఉపాధ్యక్షులు మారెళ్ల సుబ్బారావు, నల్లూరి జయప్రకాష్ నారాయణ, డాక్టర్ మొగిలి దేవ, కరాటే కోచ్‌లు వేంకటేశ్వర్లు, విజయలక్ష్మి, రామకృష్ణ, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## చెర్లోపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : పెద్ద దోర్నాల మండలంలోని చెర్లోపల్లి స్కూల్ నందు జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపు మంగళవారం నిర్వహించారు. ఈ క్యాంపు కొర్రపోలు ఆరోగ్య కేంద్రం డాక్టర్ శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ ఖాదర్ రసూల్, డాక్టర్ బాలేశ్వరయ్య అప్తమాలజీ అసిస్టెంట్ ఎస్ కవిత. వైద్య సేవలు అందించారు. ఈ వైద్య శిబిరంలో 332 మంది రోగులకు వైద్య సేవలు అందించారు. ఒకరిని మెరుగైన వైద్యం కోసం రిఫర్ చేశారు. ఈ వైద్య శిబిరంలో సిహెచ్ఓ. గౌస్, హెల్త్ సూపర్వైజర్ రాఘవేంద్రరావు, కాసింబి, వైయస్సార్ ఆరోగ్యశ్రీ ఆరోగ్య మిత్ర.మందగిరి చంద్రశేఖర్. రాజేష్‌వ బాల గురవమ్మ, సచివాలయం ఆరోగ్య కార్యకర్తలు లక్ష్మీదేవి, బేగం, సరస్వతి, ముగమ్మ, 104 డ్రైవర్ భాష, చర్లపల్లి సచివాలయం సిబ్బంది, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

## అనాథలకు బియ్యం అందజేత

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఎన్ఆర్అండ్‌పీఎం హైస్కూల్ చీరాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గీతిక అనిరుద్ధ్‌ల ఆర్థిక సహకారంతో అనాథ వృద్ధులకు,పేదలకు అన్నదానం కోసం స్థానిక రామస్తంభంకు ఒక బస్తా బియ్యం,చైతన్య మనో వికాస పునరావాస కేంద్రంనకు ఒక బస్తా బియ్యం అందించారు. పోలుదాసు రామకృష్ణ,చారుగుళ్ళ గురుప్రసాద్, గొడవర్తి సుధాకరరావు,అమరా వీరాంజనేయులు, చింతా రమేష్, కెవి సుబ్బారావు, శీరాం రమేష్, పూర్ణచంద్రరావు, మధుసూదనరావు,రామేశ్వర ప్రసాద్,జివై ప్రసాద్, చలపతి, నారాయణమూర్తి, ఎస్.వీ స్వామి, రవి రామారావు, వాకింగ్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## 9న ఆల్బెండాజోల్ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర - నిజాంపట్నం : జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఈ నెల 9న విద్యార్థులకు ఉచితంగా ఆల్బెండాజోల్ మాత్రలను పంపిణీ చేస్తున్నట్లు కూచినపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ నాగార్జున,డాక్టర్ ప్రణవి,సూపర్వైజర్ మురళి తెలిపారు.ఈ మేరకు మంగళవారం కూచినపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంలు,ఎంఎల్ హెచ్పి,ఆశా కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులి పురుగులను నులిమేద్దామని పిలుపునిచ్చారు.కూచినపూడి పీ హెచ్ సీ వైద్యశాల పరిధిలోని 42 అంగన్వాడీ కేంద్రాలు అలాగే 66 ప్రభుత్వ పాఠశాలల లోని 4174 విద్యార్థులకు నులిపురుగుల నివారణ కొరకు ఆల్బెండాజోల్ మాత్రలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.నెల 9న జరగనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్పి, ఆశాలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోసకారి బీజేపీని తరిమికొడదాం

- అదాని, అంబానీలకు దోచిపెట్టడం తప్ప ప్రజాభివృద్ధి ఎక్కడ?
- వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించడమే లక్ష్యంగా పాలన
- నల్ల చట్టాలతో కార్మికులను బానిసలుగా మార్చిన కేంద్రం
- అదే పోకడలో రాష్ట్రంలో వైసీపీ పాలన
- 16న పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి
- సంయుక్త మోర్చా, కార్మిక సంఘాల సదస్సులో వక్తల పిలుపు

విశాలాంధ్ర-ఒంగోలు: కేంద్రంలో రైతాంగ, కార్మిక, వ్యవసాయ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మోసకారి బీజేపీ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికలలో తరిమి కొట్టాలని కోరుతూ ఈనెల 16వ తేదీన దేశవ్యాప్తంగా నిర్వహించే పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఒంగోలులోని ఆచార్య రంగా కిసాన్ భవన్ లో మంగళవారం సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు.

ముఖ్యఅతిథిగా పాల్గొన్న సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చినవాగ్దానాలను అమలు చేయకుండా మోసగిస్తుందన్నారు. వ్యవసాయం, పరిశ్రమలు, గనులు, విద్యుత్, అటవీ సంపద, రవాణా, బ్యాంకింగ్, ఎల్ఐసి ని తదితర సంస్థలన్నిటిని అదాని,అంబానీ తదితర కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్ప చూస్తుందన్నారు. దాదాపు ఏడాది పాటు దేశవ్యాప్తంగా రైతులు ఢిల్లీ నడిబొడ్డున చేపట్టిన ఉద్యమానికి తలొగ్గిన ప్రధాని మోదీ రైతాంగ సమస్యల పరిష్కారానికి లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో విఫలమయ్యారన్నారు. డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు అన్ని పంటలకు సీటు ప్లస్ 50 శాతం ప్రకారం మద్దతు ధర నిర్ణయించి, చట్టబద్ధ హామీ ఇచ్చిన మోడీ ఆ హామీలను తుంగలో తొక్కి పాలన సాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా దేశంలోని కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 చట్టాలను నాలుగు కార్మిక కోడ్లుగా మార్చి కార్మికులను కట్టు బానిసలుగా కార్పొరేట్ శక్తుల ముందు నిలపాలని భావిస్తున్నాడని ధ్వజమెత్తారు. రానున్న ఎన్నికలలో మోసగారి బిజెపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు. సదస్సుకు అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన ఆచార్య కిసాన్ సంస్థ జిల్లా ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య మాట్లాడుతూ రైతుల రుణమాఫీ రుణ ఉపశమన చట్టం తేవాలన్నారు. ఆహార భద్రత చట్టాన్ని పటిష్ట పరచాలన్నారు. విద్యుత్ చెత్త సవరణ బిల్లును ఉపసంహరించుకొని స్మార్ట్ మీటర్ల బిగింపును నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు.

తఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్డే హనుమా రెడ్డి మాట్లాడుతూ భూ హక్కుల చట్టం ను వెంటనే రద్దు చేయాలన్నారు. జిల్లాలోని పాడి రైతులను ఆదుకోవాలని అన్నారు. అమూల్ కు కట్టబెట్టిన ప్రకాశం జిల్లా డైరీ ని ప్రభుత్వం తన నియంత్రణలో తీసుకొని ప్రభుత్వమే పాల డైరీ ని నిర్వహించాలని డిమాండ్ చేశారు. జామాయిల్, సుబాబుల్, సరుగుడు కర్రకు గిట్టుబాటు ధరలు కల్పించి వాటిని అమలు చేయాలని అన్నారు. మరో అధ్యక్షుడిగా వ్యవహరించిన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కాలం సుబ్బారావు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దుచేసి పాత పద్ధతిలో 44 కార్మిక చట్టాలను అమలులోకి తేవాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ 26 వేలు అమలు చేయాలన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలన్నారు. కడపలో ఉక్కు కర్మాగారాన్ని నిర్మించాలని అన్నారు. లేనిపక్షంలో రానున్న ఎన్నికలలో బిజెపిని భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు.

ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే వీరారెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని వెలిగొండ ప్రాజెక్టుకు పూర్తిస్థాయిలో నిధులు ఇచ్చి నిర్వాసితులను ఆదుకుని, ప్రాజెక్టును నీటితో నింపాలని డిమాండ్ చేశారు. అలాగే గుండ్లకమ్మ ప్రాజెక్టుకు విరిగిపోయిన2,3 గేట్లను వెంటనే నిర్మించాలని అన్నారు. కరువు తుఫాను నష్టప రిహారాలను వెంటనే ఇవ్వాలని, అందరికీ పంటల బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావ్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందన్నారు. ప్రత్యేక హోదాను నిరాకరించింద న్నారు. వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ఇవ్వాల్సిన ప్రత్యేక ప్యాకేజీలు అమలు చేయడం లేదన్నారు. రైల్వే జోన్లు ఎగనామం పెట్టారన్నారు. కృష్ణా జలాల కంపెనీలో రాష్ట్రానికి తీరని ద్రోహం తలబెట్టారన్నారు. రామన్న ఎన్నికలలో రాష్ట్రానికి తినని ద్రోహం చేసిన బిజెపి ప్రభుత్వాన్ని, వాటికి మద్దతుగా నిలిచే పార్టీలను తరిమి తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీలకు రాయితీలు ఇస్తున్న ప్రభుత్వం సామాన్య ప్రజల నిత్యావసర వస్తువులపై జీఎస్టీ పేరుతో పన్నులు వసూలు చేయడం దుర్మార్గం అన్నారు. గత పది ఏళ్ల బిజెపి పాలనలో అదాని, అంబానీ లు ప్రపంచ కుబేరుల జాబితాలో చేరగా పేద రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు లక్ష 50 వేల మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు అన్నారు. రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాన్ని గద్దె దించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 16న తలపెట్టిన పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్ లను జయప్రదం చేయాలి అన్నారు. ఈ సదస్సులో ఐద్వా జిల్లా నాయకురాలు కంకణాల రమాదేవి, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు నాంచార్లు, ఏఐ కేకేఎస్ నాయకులు భీమవరపు సుబ్బారావు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ డి మౌలాలి, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కరుణానిధి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు పివిఆర్ చౌదరి మాట్లాడారు.

## ఎస్టీయూ జిల్లా కార్యవర్గం..

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఎస్టీయూ జిల్లా కమిటీ సభ్యుల ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎర్రయ్య వ్యవహరించారని జిల్లా అధ్యక్షులుగా బడుగు శ్రీనివాస్ తెలిపారు. ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి గుడివాడ అమరనాథ్ అధ్యక్షతన ఎన్నికలు నిర్వహించారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా చందు వెంకటేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షులుగా ఎం.శ్రీధర్, ఆసిఫ్ అలీ,ఆర్థిక కార్యదర్శిగా బొంతా వెంకటేశ్వర్లు, ఉపా ధ్యక్షులుగా ఎం.ఏసురత్నం, ఎం.సత్యనారాయణ, క.జగన్ మోహన్‌రావు, జి.కాంచనరావు,టి.సాంబశివరావు,గవిని శ్రీనివాసరావు,అదనపు ప్రధాన కార్యదర్శిలుగా ఎన్.బి.సుభాని,పి.వి నాగరాజు కార్యదర్శులుగా బి.శ్రీని వాసరావు,జే.వాసుదేవరావు,ఏ.వి.నారాయణ,బి.నాగరాజు,రాష్ట్ర కౌన్సిలర్‌లు గా చందా నరసింహారావు, గుగ్గిలం ఉదయ్ శంకర్,వంకా ప్రభాకరరావు, కే.ఏ.కే జిలాని,మైనార్టీ కన్వీనర్‌గా ఎండి ముజఫర్ జానీ, సిపిఎస్ కన్వీనర్‌గా బొడే ప్రసాద్ ఆర్థిక కమిటీ సభ్యులుగా త్రివిక్రమరావు తదితరులు ఎన్నికయ్యారని ప్రధాన కార్యదర్శి గుడివాడ అమర్నాథ్ తెలిపారు.

## చిత్తశుద్ధితో లక్ష్యాలను చేరుకోవాలి

**విశాలాంధ్ర-పెద్దదోర్నాల :** విద్యార్థులు చిత్తశుద్ధితో విద్యను అభ్యసించి తమ లక్ష్యాలను చేరుకోవాలని గురుకులం జాయింట్ సెక్రటరీ రమణమూర్తి తెలిపారు. మంగళవారం మండలంలోని తిమ్మాపురం గ్రామంలో గల ఏకలవ్య గురుకుల పాఠశాలలో మంగళవారం పదవ తరగతి విద్యార్థులు, ఇంటర్ విద్యార్థులకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం. ఏకలవ్య గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శామ్యూల్ జోబ్ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గురుకులం జాయింట్ సెక్రెటరీ, రమణమూర్తి, గురుకులం డిప్యూటీ సెక్రటరీ రామ్మోహన్‌రెడ్డి, హూ ఇస్ ది శ్యాంసుందర్రావు, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ ఎం శ్రీనివాసరావు, ఎంఈఓ మస్తాన్ మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్నందున కాలాన్ని వృధా చేయకుండా ప్రతి ఒక్క సబ్జెక్టును క్షుణ్ణంగా చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆయన కోరారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు క్రమశిక్షణతో, ఇష్టంతో కష్టపడి చదివి మంచి ఉత్తీర్ణత సాధించి, అటు తల్లిదండ్రులకు, ఇప్పుడు కష్టపడి చదివితే, రేపు సుఖపడతారని తెలియజేశారు. విద్యార్థులు పరీక్షల దృష్టిలో పెట్టుకొని, లక్ష్యాన్నిఎంచుకొని చదువుకోవాలని తెలియజేశారు. సాంస్కృత కార్యక్రమాలు అబ్బురపరిచాయి అనంతరం పిల్లలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భౌబోయ్!

- హడలిపోతున్న ప్రజలు
- భయాందోళనలో చిన్నారుల తల్లిదండ్రులు
- వాహనదారులను వెంబడిస్తున్న వీధికుక్కలు
- పట్టించుకోని అధికారులు

**విశాలాంధ్ర-పీసీపల్లి :** గ్రామ సింహాలు ప్రజల పాలిట యమకింకరులుగా మారుతున్నాయి . విశ్వాసానికి కేరాఫ్ అడ్రస్‌గా పేరొందిన వీధి కుక్కలు ఇప్పుడు ప్రజలపై దాడులు చేస్తున్నాయి. పీసీపల్లి మండలంలో వీధికుక్కలు వీరంగం సృష్టిస్తున్నాయి. చిన్నారులు, పెద్దలు అనే తేడా లేకుండా విచక్షణా రహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరుస్తున్నాయి. ప్రజలు బయటికి వెళ్ళాలంటే వణికిపోతున్నారు. పిల్లల్ని ఆడుకోడానికి పంపిం చాలన్నా భయపడి పోతున్నారు. కుక్కల స్వైర విహారంతో ఇంటి నుంచి అడుగు బయట పెట్టాలం టే జనం జంకుతున్నారు.

మండలంలోని పలు గ్రామాల్లో వీధి దీపాలు సరిగ్గా లేకపోవడంతో కుక్కలు గుంపులు గుంపులు గా సేద తీరుతున్నాయి. పగలు, రాత్రి తేడా లేకుండా వివిధ పనుల నిమిత్తం వెళ్లే వాహన చోదకులు, పాదాచారులపై కుక్కలు దాడికి పాల్పడుతుండటంతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. నిత్యం రోడ్ల మీద సంచరిస్తున్న కుక్కలు పాద చారులు, వాహనదారులపై దాడికి పాల్పడుతు న్నా యి. వెంటపడి తరుముతున్నాయి. కుక్కకాట్లకు గురవుతున్న వారి సంఖ్య పెరిగిపోతుంది. ఇంత జరుగుతున్నా అధికారులు కుక్కల

బెడదను నివారించడం లేదు.

**మూగజీవాలపైనా దాడి..**

ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు తదితర మూగ జీవాలు కుక్క కాట్లకు గురవటమే కాకుండా పలుచోట్ల మృత్యువాత పడిన సంఘటనలు అనేకం ఉన్నాయి. లేగ దూడలు కుక్కలదాడిలో మృత్యువాత చెందటంతో పాడి రైతులు ఆందోళన చెందుతున్నారు.

**పట్టించుకోని అధికార యంత్రాంగం..**

కుక్కల సంఖ్య పెరగకుండా జంతు సంతాన నిరోధక కేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన అధికారు లు ఆ దిశగా చర్యలు చేపట్టడంలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జంతు సంతాన నియంత్రణ ప్రాజెక్టు కింద 50 శాతం నిధులను ప్రభుత్వం అందజేస్తుంది. మరో 50 శాతం మున్సిపాలిటీల నుంచి సమకూర్చుకోని, వీధి కుక్కలకు టీకాలు వేయాల్సి ఉండగా, అధికారులు పట్టించుకోక పోవడంతో కుక్కల బెడద తీవ్రమైందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.